ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543 ఉదయం ★★ TELEPHONE : 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా	పోస్టు ద్వారా
	ఉ.పై.	ఉ.పై
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, బోస్టు నెం 334 విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు 121323

సంపుటి 9 సంచిక 351 విజయవాడ, జూన్ 24, 1969 మంగళవారం 6 పేజీలు 12 పైసలు

సూదిలేకుండా ఇంజెక్షన్

మాస్కో, జూన్ 23— సోవియెట్ శస్త్ర వైద్య పరికరాల పరిశోధక సంస్థలో పనిచేసే శాస్త్రజ్ఞులు సూదిలేకుండా ఇంజెక్షన్ యిచ్చే సాధనాన్ని రూపొందించారు. దాని పేరు బి. ఐ. పి. 4. ఇది ఇంజెక్షన్ చేయవలసిన మందును వాయుశక్తి సహాయంతో చర్మంగుండా శరీరంలోకి ప్రవేశించేట్టు చేస్తుంది. ఏ మాత్రం నొప్పిలేకుండా మందును శరీరంలో ఎంతలోతుకు కావాలంటే అంత లోతుకు ఈ సాధనం ఇంజెక్టు చేస్తుంది.

తెలంగాణా విషయమై ఢిల్లీ సంభాషణలలో ప్రతిష్టంభన

బేగంపేట విమానాశ్రయంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప వెల్లడి

ముందుగా నిర్ణయానికి భిన్నంగా 25 వ తేదీన మురార్జీ హైదరాబాద్ ప్రయాణం రద్దు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ జూన్ 23—

తెలంగాణా సమస్యకు సంబంధించి ఢిల్లీ చర్చలు ప్రతిష్టంభనలో పడినట్టు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ చెప్పారు.

ముందుగా భావించినట్టుగా ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ 25 వ తేదీన హైదరాబాద్ వెళ్ళరాదని నిర్ణయించుకున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

శ్రీ నిజలింగప్ప బెంగుళూరు వెళుతూ, బేగంపేట విమానాశ్రయంలో ఎందరో వారితో మాట్లాడుతూ, తెలంగాణకుచెందిన ముగ్గురు నాయకులు నేటి ఉదయం శ్రీ మురార్జీని కలుసుకొనగలరని తిరువాత నేటి రాత్రికాని లేదు ఉదయం కాని శ్రీ మురార్జీ అతనితో సంప్రతింపగలరని చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా నాయకుడు శ్రీ రామచంద్రారెడ్డి నేడు ఢిల్లీ నుంచి ఇక్కడకు తిరిగి వచ్చారు.

తెలంగాణా సమస్యకు పరిష్కారం నేటి సాయంత్రం తెలంగాణా నాయకులతో (శ్రీ మురార్జీ జరిపే చర్చలపై ఆధారపడివున్నట్టు తాను చెప్పాడు

ప్రైసిడెంట్ పాలన వెంటనే విధించరాదేమోనట

వెంటనే ప్రెసిడెంట్ వారి ప్రవేశపెట్టడంగాని లేదా ఎత్తివేత తెలంగాణా రాష్ట్రం ఇవ్వడంగాని కేంద్రానికి దురభిప్రాయం తోచినట్టు అయిన చెప్పాడు.

తరువాత ప్రెసిడెంట్ పాలన విధించే అవకాశమున్నదా అని ప్రశ్నించగా, ఏమైనా గందరగోళవాదిగా తాను నేటి గురించి మాట్లాడే ఆలోచిస్తానని, రేపటి గురించి కాదని అయిన అన్నారు.

దౌర్జన్య చర్యలను విడనాడాలని తెలంగాణా ప్రజాప్రతినిధులకు నేడు సూచించారు.

ఢిల్లీలో కేంద్ర నాయకులతో తెలంగాణా నాయకుల చర్చలను గురించి ఆయన వివరించారు. వారి వాదనలు, సానుభూతితో, అవగాహనతో వినడం జరిగినవని అయిన అన్నారు.

అయితే ఇంతవరకు సంతృప్తి కలిగే పరిష్కారం కనుగొనడం సాధ్యపడలేదని అయిన చెప్పారు.

వెంటనే రాష్ట్రపతి పాలన విధించడానికి లేదా రాష్ట్ర ఎన్నికలకు అంగీకరించడం కష్టమని కేంద్రం అభిప్రాయం ఎక్కువగా ఉన్నదని అయిన చెప్పారు. అన్ని అంశాలను మరింత సానుభూతితో పరిశీలించవలసి వున్నదని తెలంగాణా ప్రాంతానికి ఏదో అన్యాయం జరిగిన ఎక్కువో దాన్ని తొలగించడానికి సత్వరమే చర్యలు గైకొనగలమని శ్రీ నిజలింగప్ప అన్నారు.

తెలంగాణా మిగులు నిధులు

తెలంగాణాకు మిగులు నిధులు లేనప్పటికీ పారిశ్రామికంగాను, వ్యవసాయకంగాను తెలంగాణా వెనుకబడివున్న దృష్ట్యా ఆ ప్రాంతం ప్రజల న్యాయబద్ధమైనకోర్కెలను తీర్చే నిమిత్తం అవసరమైన డబ్బును సేకరించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తగు మార్గం అన్వేషించాలని అయిన అన్నారు.

శాంతిభద్రతల సమస్య

శాంతిభద్రతలను కాపాడాలన్న పేరుతో ప్రభుత్వం మితిమీరి వ్యవహరించిందన్న ఆరోపణను గురించి శ్రీ మొరార్జీ దేశాయ్ హైదరాబాద్ వచ్చినప్పుడు ఉన్నాపై జరపగలరని అయిన అన్నారు.

తెలంగాణా ప్రజలకు విజ్ఞప్తి

ఈరోజుగా తెలంగాణా ప్రజలు శాంతి భద్రతలను కాపాడాలని, దౌర్జన్య చర్యలను విడనాడి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రజల మంచి పేరును నిలబెట్టుకోవాలని కాంగ్రెసు అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్యపై మరింత చర్చలకు తగు వాతావరణం ఏర్పడగలదన్న ఆశాభావాన్ని అయిన వ్యక్తంచేశారు.

తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు గుర్తింపు సమస్య

తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీని గుర్తించగలరా? అని ప్రశ్నించగా

(మిగతా 4 వ పేజీలో)

"హామ్లెట్"

రాజధానిలో 6 వేల మంది సత్యాగ్రహం

వివిధ ప్రదేశాలలో నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన రెండు వేల మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 23—

ప్రత్యేక తెలంగాణా సాధన కోసం గత ఆరు నెలలుగా సాగుతున్న ఉద్యమంలో ఇంతవరకు కనీవినీ ఎరుగని విధంగా నగరంలో నేడు శాంతియుత సత్యాగ్రహం జరిగింది.

రాష్ట్ర రాజధానిలో పెక్కుచోట్ల నిషేధాజ్ఞలు ఉల్లంఘించినందుకు సుమారు రెండు వేల మందిని నేడు పోలీసులు అరెస్టు చేశారు.

నేటి సాయంత్రం వరకు రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తల ప్రకారం నల్గొండ జిల్లాలో 130 మందిని, నిజామాబాద్ జిల్లాలో 11 మందిని ఖమ్మం జిల్లాలో 19 మంది నిషేధాజ్ఞలు ఉల్లంఘించినందుకు అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది.

దువనగిరిలో విన్న 18 మందిని, నల్గొండ జిల్లాలో, ఖమ్మం జిల్లాలో 27 మందిని అరెస్టు చేశారు.

సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌వద్ద నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తున్నవారు రాళ్ళు విసురుతూ పోలీసు జీపును సూపరింటెండెంట్, రిజర్వ్ పోలీస్ ఇన్స్పెక్టరు, నలుగురు పోలీసులు గాయపడినట్టు పోలీసు ప్రతినిధి ఒకరు తెలియపరచారు.

నగరంలోని కొద్దిచోట్లతూడా రాళ్ళు విసరిన సంఘటనలు జరిగాయి. అక్కడి అరెస్టు అయిన సత్యాగ్రహులను పోలీసు పరచారు

కోఠి ఆవరణలో వున్న పోలీసు లారీ ధ్వంసమై పోయింది. అక్కడి చేరిన సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి ప్రయోగించ వలసి వచ్చింది.

నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన శ్రీలు సెంట్రల్ క్రైమ్ స్టేషన్ వద్ద నుంచున్న ఆహారాన్ని చెరగొట్టారు.

కంట్రోలు రూమువద్ద సత్యాగ్రహులపై లాఠీఛార్జి చేసినందుకు తెలంగాణా సమితి నాయకుడు శ్రీ ఎస్. వెంకటరామరెడ్డి విచారిస్తూ ఒక ప్రకటన చేశారు.

ఈ సంఘటన జరిగినపుడు వాహనంలో వున్న శ్రీసత్యాగ్రహులు క్యాంటీన్‌లో మంచినీరు త్రాగడానికి కిందకు దిగారని వారిలో ముగ్గురికి రెప్పపడగిలాయని పేర్కొన్నారు.

ఈరోజు సత్యాగ్రహంలో పాల్గొన్నవారిలో శ్రీలు, వృద్ధులు పిల్లలు, పిల్లల తల్లులు వాళ్ళున్నారు కొటుంబాలకు కుటుంబాలే కొన్నిచోట సత్యాగ్రహంలో పాల్గొన్నాయి

నర్సింగ్ పోలీసు స్టేషన్ ముందు సత్యాగ్రహం చేసిన 21 మంది సత్యాగ్రహులపై పోలీసులు లాఠీఛార్జి చేసినట్టు ఒక కూరు ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ కొమ్మూరి తెలియజేశారు.

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వెంటనే రాజీనామా చేయాలని, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించాలని కోరుతూ సెక్రటేరియట్ ముందు ప్రదర్శనలు చేసిన 19 మంది విద్యార్థుల బృందాన్ని పోలీసులు నేడు అరెస్టు చేశారు. ఈ బృందానికి శ్రీ ఎస్. సదానంది నాయకత్వంవహించారు.

మెదక్ జిల్లా సంగారెడ్డిలో 958 మంది సత్యాగ్రహులు నేడు అరెస్టు అయ్యారు.

అరెస్టు అయినవారిలో 11 మంది సర్పంచులు కూడా వున్నారు.

పటాన్‌చెరు ప్రక్కవున్న 11 గ్రామాలవారు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

ప్రత్యేక తెలంగాణా కావాలని, ముఖ్యమంత్రి దేవ్ దేవ్, కలెక్టర్ దేవ్ దేవ్ అని వివిధవాదాలు చేశారు.

ముఖ్యంగా నగరం ముఖద్వారా లవబడే, చాదర్‌ఘాట్ వంతెన, అమీర్‌పేట, దిల్సుఖ్‌నగర్, సికిందరాబాద్ ప్రాంతాలలో వందలాది సత్యాగ్రహులు మార్గాన్ని పూర్తిగా ఆక్రమించుకుని వివాదమిస్తూంటే సత్యాగ్రహాన్ని తిలకించడానికి వచ్చిన వేలాది ప్రజానీకం మార్గాని కిరువైపుల గుమిగూడటంతో ఉదయం నుంచీ మంచి నగరంలోని రాకపోకలు స్తంభించిపోయినాయి

సత్యాగ్రహులను తీసుకువెళ్ళడానికి లారీలు దొరకలేదు.

అరెస్టుకాబడ్డ సత్యాగ్రహులను లారీలలో తీసుకొనివచ్చుటకు, కోర్టు ఆవరణ సరిపోలేదు "జై తెలంగాణా" నినాదాలు మారుమ్రోగుతుంటే. బార్జీపీట్లు తయారుజేసే మనుష్యులు లేక సత్యాగ్రహులు వారి బార్జీపీటలు వారు తీసుకున్నారు.

శ్రీలు, పురుషులు, బాలురు నినాదాలు ఇస్తూ, ఎనిమిదుకు పైగా కేంద్రాలలో చేరారు. వివిధ ప్రాంతాలనుంచి ఊరేగింపులు బయలుదేరి, చాదర్‌ఘాట్ వంతెన అడ్డగించారు. ఇసామియా బజారు, అంబర్‌పేట, ముషీరాబాద్, సుల్తాన్‌బజార్, దిల్సుఖ్‌నగర్, నల్లకుంట మొదలైన కేంద్రాలను చేపట్టారు. అనేకచోట్ల, ఉదాహరణకు చాదర్‌ఘాట్ వంతెనవద్ద రోడ్డు బంద్ కావడంవల్ల, బండ్లు, నడిచిపోయే వారు కూడా ఆ మార్గం విడిచి ప్రక్కమార్గాలగుండా వెళ్ళవలసి వచ్చింది.

అడిక్స్ సెంటర్‌లో ప్రజా సమూహం చేరడంతో దుకాణాలన్నీ మూసివేశారు అందరికంటే ముందు ప్రత్యేక తెలంగాణా అర్బన్ లిస్టుల బృందం శ్రీ అన్వర్ మైకేల్ నాయకత్వాన సత్యాగ్రహంచేసి, అరెస్టు అయ్యింది అర్బన్ లిస్టులకు పార్లమెంటు సభ్యులు డాక్టర్ జి. ఎస్. మేల్కోటే పూలమాలలు వేశారు

కొన్ని ప్రాంతాలలో ముఖ్యమంత్రి, కాంగ్రెస్ అధ్యక్షుని దిష్టిబొమ్మలను తగులబెట్టారు.

అరెస్టు అయిన సత్యాగ్రహులతో నగర క్రిమినల్ కోర్టు ఆవరణ నిండిపోయింది. కోర్టుగదులలోకూడా "జై తెలంగాణా" నినాదాలు యివ్వడంతో కోర్టు కార్యక్రమాలకు అంతరాయం కలిగింది.

నిషేధాజ్ఞలను ధిక్కరించడంలో నేడు సుమారు 10 వేలమంది సత్యాగ్రహులు పాల్గొన్నారని తెలంగాణా ప్రజాసమితి వర్గాలు తెలియజేశాయి

తెలంగాణాలో 62 కేంద్రాలలో సత్యాగ్రహం జరిగినట్టు ఆ వర్గాలు తెలియజేశాయి.

నగరంలోని మేజిస్ట్రేటు కోర్టులు తాము విచారించే దైనందిన కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేసి తెలంగాణా ప్రజా

(మిగతా 4 వ పేజీలో)

ప్రధాని ఇందిరా గాంధి టోక్యో ఆగమనం

జపాన్‌లో అయిదురోజుల పర్యటన ప్రారంభం

టోక్యో, జూన్ 23—

జపాన్‌లో అయిదు రోజులపాటు సుహృద్భావ పర్యటన జరిపే నిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి సాయంత్రం ఇక్కడకు వచ్చారు.

ఆమె విమానం దిగుతున్న సందర్భంలో టోక్యోలో భారీవర్షం కురుస్తున్నది.

పౌరవిమానయానం, జపాన్ ఉద్యోగులు టోక్యోలో నివసిస్తున్న భారతీయులు ప్రధానికి విమానాశ్రయంలో మన స్వాగతం చెప్పారు.

జపాన్ ప్రధాని ఇసాకుసాటోతో ప్రధాని మాట్లాడుతూ భారతీయుల ఆహ్లాదంతో తాను ఇక్కడకు వచ్చానని, రెండు దేశాలకు సంబంధించిన సమస్యలను గురించి, అంతర్జాతీయ సమస్యలను గురించి తాను చర్చించగలనని భారతప్రధాని అన్నారు.

విదేశీ పర్యటనకు ప్రధాని పయనం

పాలం విమానాశ్రయంలో దినేష్‌సింగ్ ప్రభృతుల వీడ్కోలు

న్యూఢిల్లీ, జూన్ 23— ప్రధాని ఇందిరా గాంధి జపాన్, ఇండోనేషియాలో నేడు రోజులపాటు పర్యటన జరిపేనిమిత్తం నేటి తెల్లవారుఝామున బయలుదేరివెళ్ళారు.

పర్యటనకు బయలుదేరడానికి ముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తన పర్యటన ముఖ్యంగా "స్నేహ సౌహార్దాల" కోసం ఉద్దేశింపబడినదని ఆమె పేర్కొన్నారు.

తాను జపాన్ వెళ్ళి చాలా రోజులయినదని ఆమె చెప్పారు. జపాన్ అతివేగంగా అభివృద్ధి చెందుతున్న దేశమని శ్రీమతి గాంధి అన్నారు.

జపాన్ సాధించే అభ్యుదయం పురోగతి వృద్ధిని మనందరూ గమనిస్తూవుండాలని అని ఆమె చెప్పారు.

హైదరాబాద్‌లో సత్యాగ్రహులపై లాఠీఛార్జి

పలువురికి గాయాలు

హైదరాబాద్ జూన్ 23— పలువురు తెలంగాణా సత్యాగ్రహులను నేటి సాయంత్రం నగర మేజిస్ట్రేట్ కోర్టుకు తీసుకొని వెడుతూవుండగా వారు గట్టిగా నినాదాలు అవడానికి గాను పోలీసులు లాఠీఛార్జి చేసినట్టు అందువల్ల సత్యాగ్రహులు గాయపడినట్టు తగిలినట్టు తెలుస్తున్నది.

గాయాలు తగిలిన వారిని ప్రజాసమితి నాయకులు నగర మేజిస్ట్రేట్ శ్రీ కె. కామేశ్వరరావు ఎదుట హాజరు పరచారు. హాజరు పరచిన వారిలో కాసర పట్టుధు శ్రీ మాణిక్ రావు, కోర్టులో వున్న న్యాయవాదులు కూడా వున్నారు.

ప్రశాంతంగా సత్యాగ్రహం చేస్తున్న వారిపై లాఠీఛార్జి చేసినట్టు నగర శ్రమివర్ కోర్టు అడ్వకేట్స్ ఆరోపణ చేశారు.

లాఠీఛార్జి చేసిన ఉదంతాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్ళడానికి, రాష్ట్రంలో తక్షణమే రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని కోరుతూ ఒక వినతి పత్రం సమర్పించడానికి రాజభవన్‌వరకు కార్యక్రమం ఆరంభించి న్యాయవాదులు విన్నయించారు.

పోలీసుల యూనిఫారంలో ఒక భాగమైన వారి నంబరును ధరించలేదు కూడా అడ్వకేటు చీఫ్ సిటీ మేజిస్ట్రేట్ దృష్టికి తెచ్చారు.

పోలీసులపై సత్యాగ్రహులు రాళ్ళు విసరగా పలువురికి గాయాలు తగిలినట్టు కూడా తెలుస్తున్నది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి హైదరాబాద్ రాక

హైదరాబాద్, జూన్ 23— తెలంగాణా సమస్యపై ఢిల్లీ చర్చలలో పాల్గొన్న అనంతరం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చారు.

చర్చల పరిణామంపై విలేకరులతో వ్యాఖ్యానించడానికి అయిన విముఖతనుచూపారు. అయితే రెండు విలేకరులను కలవనుకోగలనని హామీ ఇచ్చారు.

తన విమోచకవర్గం ప్రజల సమావేశం విన్న పిమ్మటే జరుగుతుందని, వారు ప్రత్యేక తెలంగాణాకు తమ సుముఖతను వ్యక్తం చేయాలని అయిన పేర్కొన్నారు.

ఢిల్లీ చర్చలపట్ల రామచంద్రారెడ్డి సంతృప్తి

త్వరలో రాష్ట్రపతి పాలన విధించగలరని ప్రత్యేక తెలంగాణా నాయకుల ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 23—

తెలంగాణా ఆందోళనను గురించి తాను కాంగ్రెసు అధిష్ఠాన వర్గంతో జరిపిన చర్చలపట్ల మాజీ మంత్రి శ్రీ సూరేల రామచంద్రారెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రత్యేక తెలంగాణా నాయకులు శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ టి. అంజయ్య, శ్రీ ఎస్. వెంకట్రామరెడ్డి కూడా నేడు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చారు.

రాష్ట్రంలో త్వరలో రాష్ట్రపతి పాలన విధించి పెట్టవచ్చునన్న ఆశాభావాన్ని వారు వెలిబుచ్చారు. తెలంగాణా ఆందోళనలో గల న్యాయాన్ని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం గుర్తించినదనికూడా వారు అన్నారు.

ప్రత్యేక తెలంగాణాకు మరొక కాంగ్రెసు ఎం. ఎల్. ఎ. సమర్థన

ప్రత్యేక తెలంగాణా కోర్కెకు మరొక కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ నరసింహారెడ్డి (కొల్లాపూర్) ఒక ప్రకటన చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి హైదరాబాద్ రాక

హైదరాబాద్, జూన్ 23— తెలంగాణా సమస్యపై ఢిల్లీ చర్చలలో పాల్గొన్న అనంతరం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చారు.

చర్చల పరిణామంపై విలేకరులతో వ్యాఖ్యానించడానికి అయిన విముఖతనుచూపారు. అయితే రెండు విలేకరులను కలవనుకోగలనని హామీ ఇచ్చారు.

తన విమోచకవర్గం ప్రజల సమావేశం విన్న పిమ్మటే జరుగుతుందని, వారు ప్రత్యేక తెలంగాణాకు తమ సుముఖతను వ్యక్తం చేయాలని అయిన పేర్కొన్నారు.

సమావేశ నోటీసు

మెస్సర్స్ వర్జీనియా టిన్నులు కోసు టొబాకోస్ కార్పొరేషను ఋణదాతల సమావేశము ది. 2-7-69 తేదీన గుంటూరులో జరుగుతుందని ఆంధ్రప్రభ, మరియు ఆంధ్రజ్యోతి దినపత్రికలలో ప్రకటించి యున్నాము. కాని శ్రీ చై. తె ఎస్. ప్రకాశరావుగారు (ట్రస్టీ) విదేశ యాత్రలో వున్నందున వారు తిరిగివచ్చిన తదుపరి మరొక తేదీ నిర్ణయించి తెలుపబడునని. జూలై 2 వ తేదీన సమావేశము జరుగబోదని ఇందుమూలముగా కోరడమైనది.

ఇట్లు,

గుంటూరు,
21-6-69. గోగినేని కనకయ్య, ట్రస్టీ.







1969 జూన్ 24 మంగళవారం
శ్రీ హేమ్యనామ సంవత్సర ఆషాఢ శుద్ధ నవమి
నవమి: సా॥ 6_49 హస్త: ఉ॥ 11_30
వర్జ్యం: రా॥ 8_23 నుంచి 9_58 వరకు

1969 జూన్ 25 బుధవారం
శ్రీ హేమ్యహేమ సంవత్సర ఆషాఢ శుద్ధ దశమి
దశమి: సా॥ 5_31 చిత్ర: ఉ॥ 11_11
వర్జ్యం: సా॥ 5_32 నుంచి 7_04 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ఇండియా, జపాన్

ఆసియా అనగానే మనకు మన దేశంవలె వెనుకబడిన దేశాలే జ్ఞాపకం వస్తాయి. జపాన్ వెంటనే స్ఫురించదు.

జపాన్ కూడా ఆసియన్ దేశమే. సాంస్కృతికంగా మిగిలిన ఆసియన్ దేశాలతో వన్నిహిత సంబంధం కలిగిన దేశమే. అయినా, దాన్ని వెంటనే ఆసియన్ దేశంగా గుర్తించలేము.

దీనికి ప్రథమ కారణం ఇండియా. చైనాలతో సహా ఆసియన్ దేశాలన్నీ స్థూలంగా వెనుకబడిన దేశాల వర్గానికి చెందినవి కాగా, జపాన్ ఒక్కటే ఆర్థికంగా విశేషాభివృద్ధి సాధించిన దేశం. అధునాతన నాగరికతలో, పరిశ్రమలలో, సైన్సులో, టెక్నాలజీలో అది పాశ్చాత్య దేశాలతో పోలికకు వస్తున్నట్టి దేశం.

నూరేళ్ళ క్రిందటి వరకు జపాన్ మిగిలిన ఆసియన్ దేశాల వలెనే వెనుకబడి వుండేది. అయితే, అది ఆనాటి యూరపియన్ దేశాల పారిశ్రామిక నాగరికత వల్ల విశేషంగా ప్రభావితమైంది. ఫ్యూడల్ వ్యవస్థకు స్వస్తి చెప్పి అతి త్వరితంగా ఆధునిక యుగంలోనికి అడుగు పెట్టింది. కొద్ది దశాబ్దాలలోనే అది ఏ యూరపియన్ దేశానికి తీసిపోని ఆర్థికాభివృద్ధిని సాధించింది.

పారిశ్రామికంగా ఈ నాడు అమెరికా, రష్యాల తర్వాత స్థానం జపాన్‌దే. ద్వితీయ ప్రపంచ యుద్ధం ఫలితంగా దాని ఆర్థిక వ్యవస్థ శిథిలమై పోయినా, పశ్చిమ జర్మనీ వలెనే కడచిన రెండు దశాబ్దాలలో అది తిరిగి అతి త్వరలో కోలుకొనడమేకాక పూర్వం కంటె పురోగమించింది. మరొక రెండు దశాబ్దాలలో అది ప్రపంచంలో రెండో భాగ్యవంతమైన దేశం కాగలదని ఆర్థికవేత్తలు విశ్వసిస్తున్నారు.

నౌకా పరిశ్రమలో జపాన్ అగ్రస్థానంలో వున్నది. కార్లు, పెట్రోకెమికల్ పరిశ్రమలలో దానిది ద్వితీయ స్థానం. మరి పెక్కు పరిశ్రమలలో దానిది తృతీయ స్థానం. వ్యవసాయంలో, ఆహారోత్పత్తిలో కేవలం ఒక పదేళ్ళలో స్వయం సమృద్ధిని సాధించడమేకాక, అది మిగులు దేశమైంది. దాని ప్రజలలో నూటికి 98 మంది విద్యావంతులు. సైన్సు, టెక్నాలజీలలో మౌలికమైన ప్రతిభను అది కనబరుస్తున్నది. విస్తీర్ణంలో ఇండియాలో ఎనిమిదవ వంతు, జనాభాలో అయిదవవంతు కూడా లేని ఒక ఆసియన్ దేశం ఇంత స్వల్పకాలంలో ఇంత ఉచ్చస్థితికి రావడం ఆశ్చర్యకరం, ప్రశంసనీయం కాదా?

ద్వితీయ ప్రపంచ యుద్ధపు స్మృతుల వల్ల కావివ్వండి, మన చూపు ఎంతసేపు యూరప్, అమెరికాలపై పే ప్రసరించి, జపాన్‌ను మనం చాలకాలం అశ్రద్ధ చేయడం జరిగింది. 1957లో తొలిసారిగా అప్పటి ప్రధాని నెహ్రూ జపాన్ సందర్శించారు. నాటి నుంచి రెండు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు లేర్పడ్డాయి. జపాన్ మనకు ఈ నాడు పారిశ్రామిక, వ్యవసాయరంగాలలో సహకారం అందజేస్తున్నది. ఎయిడ్ ఇండియా క్లబ్‌లో అది సభ్యదేశమై ఆర్థిక సహాయం అందజేస్తున్నది. ప్రధానంగా దానికి, మనకు పెద్దగా విభేదాలు లేవు. పైగా ప్రపంచ శాంతి, అణ్వస్త్ర నిషేధం మొదలైన విషయాలలో దృక్పథం ఉమ్మడిగా వున్నది. అక్కడ రాజకీయ కొనసాగుతున్న అధ్యక్షతన పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అనుసరిస్తున్న దేశం; అయినా ఎందువల్లనో జపాన్‌తో మనకు పుండవలసినంతగా సన్నిహిత సంబంధాలు లేవు. ప్రయివేట్ రంగంలో అప్పులే ప్రధానంగా స్థాయిలో పెద్దగా ఆర్థిక బంధాలు లేవు.

ఈ లోపాన్ని తొలగించడం కోసమే ప్రధాని ఇందిరా గాంధీ ఆరుగురి బృంద పర్యటనకు జపాన్ బయలుదేరి వెళ్ళారు. ఇండియా, జపాన్‌ల సంబంధాలు శతాబ్దాలనాటివి. ఇండియా నుంచి వెళ్ళిన బౌద్ధ మతం ఈ నాటికీ సజీవంగా, ప్రధాన మతంగా వున్న దేశాలలో జపాన్ ముఖ్యమైనది. శ్రీమతి ఇందిరా గాంధీ ప్రస్తుత పర్యటనతో ఉభయ దేశాల సంబంధాలు సర్వతోముఖంగా విస్తరించగలవని ఆశించవచ్చు.

ఈ కారణంచేత ప్రధాని జపాన్ పర్యటన హర్షించదగిందే. నేడు కాకపోతే మరి కొద్ది రోజుల తర్వాతనైనా అది జరగవలసిందే. అదే విధంగా ఆమె తిరిగి స్వదేశం వస్తూ మరొక ఆసియన్ దేశం- ఇండోనేసియా - కూడా వెళ్ళి దాని నాయకులను కలుసుకోనుండడం కూడా హర్షించదగిందే. కాని, ఈ సందర్భంలో మా కొకటి అనిపిస్తున్నది. ప్రధాని ఇప్పుడే దేశం విడిచి విదేశ పర్యటనకు వెళ్ళాలా? ఈ పర్యటన ఎంత అభిలషణీయమైనా దానికి ఇదే సమయమా?

తెలంగాణా సమస్య ఎక్కడి దక్కడే వున్నది. దాని పరిష్కారానికి కడచిన మూడు నాలుగు రోజులలోను జరిగిన ప్రయత్నాన్ని, ఇంకా జరుగుతున్న ప్రయత్నాన్ని మధ్యలో వదలిపెట్టి ఆమె విదేశ పర్యటన పెట్టుకున్నారు. కొన్నాళ్ళ క్రిందట తెలంగాణా సమస్య ఇదే విధంగా ఉద్రిక్త స్థితిలో వుండగా ఆమె అఫ్ఘనిస్తాన్ వెళ్ళి వచ్చారు. ఇప్పుడూ అలాగే వెడుతున్నారు. ఈ సమస్యను ఏదో విధంగా పరిష్కరించి మరీ వెళ్ళవచ్చు కదా? ఇంతలో ఏమి తొందర వచ్చింది? తెలంగాణా సమస్య వంటిదే మరి కొన్ని సమస్యలు కూడా దేశంలో వున్నాయి. వాటిని కూడా అర్థంతరంగా వదలిపెట్టి ఆమె ఇప్పుడే వెళ్ళడం అవసరమా?

జపాన్‌తోనే కాదు, అన్ని విదేశాలతోను, స్నేహ సంబంధాలను అభివృద్ధి చేసుకొనడం అవసరమే. అయినా, ఇల్లు చక్కబెట్టుకున్న తర్వాతకదా ఇంటి బయటి సంగతి?

తెలంగాణా సమస్య- కేంద్రం, ముఖ్యమంత్రుల బాధ్యత

"ఆంధ్రజ్యోతి" ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి

తెలంగాణా ఆందోళనలో ప్రాంతీయ తత్వం ఉగ్రరూపం దాల్చింది. దేశాన్ని భాషా ప్రయుక్తంగా విభజించడంవల్ల సామాన్య సమైక్యతా ఏర్పడగలదని పది సంవత్సరాల క్రితం భావించబడింది. ఈ సందర్భంలో ఇతర దేశాల అనుభవాన్ని మనం విస్మరించాము. ఉత్తరాఫ్రికాలో గాని, యూరప్‌లో గాని మతం ప్రజలను అనుబంధించే శక్తిగా పనిచేయజాలదని గుర్తించబడింది. దక్షిణ అమెరికాలో గాని, పశ్చిమ ఆసియాలో గాని భాష ప్రజలను సమైక్యపరచజాలక పోయింది. స్వాతంత్ర్యం రాకపూర్వం చాలా కాలంనుంచి విశాలాంధ్ర స్థాపన కాంగ్రెసు ప్రధాన కోర్కెలలో ఒకటి. దాని నిర్మాణం జరిగి పది సంవత్సరాలైన తర్వాత దాన్ని తిరిగి విభజించాలన్న ఆందోళన ప్రారంభమైంది. ప్రజలను సమైక్య పరచడానికి భాష తోడ్పడ జాలకపోయింది.

ప్రత్యేక విదర్భరాష్ట్ర నిర్మాణానికై ఆందోళన తీవ్రరూపం ధరించింది. అలాగే మైసూరు ప్రజలు తిరిగి పాత మైసూర్ రాష్ట్రం కావాలంటున్నారు. అస్సాంలో ఒక కొండ ప్రాంతంవారు తాము మైదాన ప్రాంతంనుంచి విడిపోతామన్నారు. ఇది మరొక రకమైన ప్రాంతీయతత్వం. జమ్మూలో ఒక మతతత్వం ప్రాంతీయతత్వం రూపాన్ని ధరించింది. లడఖ్‌లో ఒక మహమదీయుడు చెందిన బౌద్ధులు తమకు ఇతోధిక స్వపరిపాలనాధికారం కావాలంటున్నారు. ఇది మతతత్వంతో కూడిన ప్రాంతీయతత్వం. పోతే, లడఖ్‌లోనే ముస్లింలు అధికంగావున్న కార్గిల్ మహమదీయులు తమకు ప్రత్యేక జిల్లా కావాలంటున్నారు. ఈ సమస్యను జాగ్రత్తగా పరిశీలించవలసివుంటుంది. అన్ని ప్రాంతాలకు సమానికి చేసే ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనవలసివుంది.

కోర్కెల వెనుక...

ఈ కోర్కెల వెనుక వెనుకబడినతనం, నిరుద్యోగం వున్నాయి. కడచిన పదిహేను సంవత్సరాలను దేశం పారిశ్రామికంగా పురోగమించిందన్న సమయాన్ని ఎవ్వరూ కాదనలేదు. కాని, మరొక ప్రక్క జనాభా కూడా విపరీతంగా పెరుగుతున్నది. విద్యారంగంలో విశేషమైన అభివృద్ధిని సాధించాము అయితే, జనాభా అభివృద్ధికి, విద్యాభ్యున్నతికి తగిన విస్తృతిలో ఉద్యోగావకాశాలు పెరగలేదు. ఇందువల్ల ప్రజలలో విపరీతమైన ఆందోళన బయలుదేరింది. జాతీయ సమైక్యం దెబ్బతిన్నది. అయితే ఈ పరిస్థితిని స్వప్రయోజనాలకోసం రాజకీయవేత్తలు ఉపయోగించుకోవాలనుకోండి. తాము ప్రజాభిమానాన్ని కోల్పోతామన్న భీతితో ఏ రాజకీయవేత్త కనుసన్నే పనిచేయవలసిందిగా ప్రజలను కోరండి. ప్రజలకుకూడా తమసమస్యలనుగురించి కంటె పెహక్కులను గురించి వినడమే యిష్టం, మరి జాతీయ అదాయం పెరగకుండా తమ అదాయం మాత్రమే పెరగాలని వారనాలా? ఎలా అని చింతించరు? ప్రజలముందు దేశ పరిస్థితి సరిగా చిత్రించని రాజకీయవేత్తను అవకాశవాదిగా పరిగణించవలసి వుంటుంది.

ప్రాంతీయతత్వంలో మరొక విశేషం వుంది. అది ప్రజలను త్వరగా ఆకర్షించలదు. తమకు అన్యాయం జరిగిందని, తనను అలక్ష్యం చేశారని అభిప్రాయం ప్రజలకు కలిగితే, అది దావానలం వలె త్వరగా పాకుతుంది.

ఇండియా వంటి వర్ధమాన దేశంలో ఒక ప్రాంతం కంటె తక్కువ అభివృద్ధి చెందిన ప్రాంతం దేశంలో ఎప్పుడూ వుంటూనే వుంటుంది. ఇలాంటి పరిస్థితి అసంతృప్తి పై ఎదులైన రాజకీయవేత్తలు తమ స్వార్థానికి వినియోగించుకోవడం సహజం. కాని, రెండవ వర్గం ఆ రాజకీయవేత్తల వైపు వేలెత్తి చూపినంత మాత్రాన ప్రయోజనం లేదు. వారు వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజెప్పాలి. ఏ అవతృప్తికైనా ఎంతో కొంత ఆధారం వుంటుంది. కాని, ఆ ఆందోళనను మొగ్గలో నే త్రుంచివేయకపోతే అది తీవ్ర రూపం ధరిస్తుంది.

పెద్దమనుషుల ఒప్పందం

తెలంగాణాలో జరిగింది ఇదే. 1956 నాటి పెద్దమనుషుల ఒప్పందం వక్రమార్గాన అమలు జరగలేదన్న భావం తెలంగాణా ప్రజలకు ఏర్పడింది. ఈ పరిస్థితిని అసంతృప్తులైన కొందరు రాజకీయవేత్తలు వుపయోగించుకున్నారు. ఉద్యమం ప్రారంభంకాగానే కేంద్ర నాయకులు తెలంగాణా వెళ్ళి ఉద్యమ నాయకులతో చర్చించి వుండవలసింది. కాని, వ్యక్తిగతమైన అభిమానంవల్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్యేతరుగా వ్యవహరించే అవకాశమివ్వడం దీంది. హైదరాబాద్ అగ్నిగుండంలోకి చుట్టముట్టబడే వరకు ఏ కేంద్ర నాయకుడు అక్కడికి పోలేదు. ఇది కేవలం రాజకీయ సమస్య మాత్రమేనని ముఖ్యమంత్రి అన్నారు. అంటే పదవులు లేని కొందరు రాజకీయవేత్తలు ప్రారంభించిన ఉద్యమమని అయిన లాభం. తర్వాత ఈ సమస్య తీవ్రమైనప్పుడు ఇది శాంతిభద్రతల సమస్య అని ఆయన అన్నారు. ఇప్పుడు పరిస్థితి చెయ్యి దాటినదికి రాజకీయ సమస్య అని ఆయన తిరిగి అంటున్నారు. ఏడాదికి గత పది సంవత్సరాలలో తెలంగాణా ప్రజలకు అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి ఆవేదితో అగ్నికి అజ్యంపోసినట్టయింది. ఇలా ఒప్పుకున్న తర్వాత ఇక ఈ ఉద్యమాన్ని అపడం ఎలాసాధ్యం? ఉద్యమ వాదం కోర్కెలను అంగీకరించడం మినహా మార్గాంతర మేది? ఈ గందరగోళానికి కేంద్రం, రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత వహించక తప్పదు. (సశేషం)

—శ్రీ కె. రంగస్వామి

వార్తలలోని వ్యక్తి

భోలాపస్వాన్ శాస్త్రి

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిలాగ "శాస్త్రి"పదవికే వీడోక్కొత్త ముఖ్యమంత్రి శ్రీ భోలాపస్వాన్ శాస్త్రిలాగ "శాస్త్రి"కూడా ఆయన పేరులో భాగంకాదు. అది ఆయన విద్యార్హతను తెలిపే డిగ్రీ.

1967 ఎన్నికల తర్వాత ఆయన కాంగ్రెసు నుంచి వైదొలగారంటే, అందుకు కారణం పదవీ వ్యామోహం కాదు. ఆయన కాంగ్రెసు హయాంలో పది సంవత్సరాల పాటు మంత్రిగా వున్నారు. 1963లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద ఝా కామరాజ్ పథకం ప్రకారం పదవికి రాజీనామా చేసి, నాయకత్వ నిర్ణయ స్థానంలో శ్రీ దీర్ఘచంద్ పటేలీను నామినేట్ చేసినప్పటికీ తనను చేయలేదన్న కోపంతో శ్రీ భోలాపస్వాన్ పార్టీ క్రమశిక్షణకట్టి తిరుగుబాటు చేయలేదు. కాకపోతే, 1967 ఎన్నికలలో ఓడిపోయిన కాంగ్రెసు వారిని, వీరిని కిట్టనివారిని మంత్రివర నిర్మాణానికి యత్నించి, అవినీతికి ఎందుకు ఒడిగాలాన్న ఆగ్రహంతోనే ఆయన కాంగ్రెసు నుంచి రాజీనామా చేశారు. శ్రీ వి. వి. మండల్‌వంటి వ్యక్తి నాయకత్వానికి తోడ్పడ్డ మైనారిటీ మంత్రివర్గాన్ని కాంగ్రెసు సమర్థించదని దేశమన్న అపవాదు తోనే ఆయన కాంగ్రెస్ నుంచి వైదొలగారు.

ఎన్నెండు సంవత్సరాలకు పూర్వం శాసనసభ్యుడు కావడానికి ముందు శ్రీ పస్వాన్ జర్నలిస్టు. ఒక కాంగ్రెస్ హిందీ దినపత్రికలో ఆయన సబ్ ఎడిటర్‌గా పనిచేసే వారు.

బీహార్‌లో కిందటి సంవత్సరం శ్రీ మండలి తర్వాత ఆయనే కొద్దికాలం ముఖ్యమంత్రిగా వున్నారు. ఆయన ప్రవర్తనం కూడా కొద్దికాలంలోనే వివాదాస్పదమైంది. అవినీతి ఆరోపణలు లేని కొద్దిమంది మంత్రులలోనూ శ్రీ పస్వాన్ ఒకరు.

—టి

జీవవాక్కు

బ్రహ్మానందరెడ్డి గారి మెజారిటీ ఎలాటిది?

కొంతమంది ప్రముఖులు శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి, రాష్ట్రపతి పాలనను విధించాలని మరి కొంతమంది ముఖ్యులు, అలా చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, ఆ పిలుపులోని మెజారిటీ వర్గీయులను కించపరచడమేనని వాదిస్తున్నారు.

ప్రస్తుత సమస్యను నిష్పక్షతతో, రాజకీయ పరిజ్ఞానంతో ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పరిష్కరించాలి. నేడు శ్రీ బ్రహ్మానందరెడ్డికి అసెంబ్లీలో ఏవిధంగా మెజారిటీ వున్నదో, అదేవిధంగా లోగడ కాంగ్రెసేతర ప్రభుత్వాలను బర్తరఫ్ చేసినప్పుడు అయారాస్త్రాలలో వారికి కూడా మెజారిటీ వున్నది.

ఇకపోతే రాష్ట్రంలో అడు నెలలనుంచి శాంతిభద్రతలను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైనది. తెలంగాణానుంచి వేలాదిమంది ఆంధ్రులు కాందిశీకులై తరలివస్తుంటే వారికి తగు రక్షణను యివ్వలేక పోయింది.

రాష్ట్ర మంత్రివర్గం చేసిన పట్టాలు, అడికాలు చెల్లవని ఉన్నత న్యాయస్థానాలు తీర్పులు యిచ్చినప్పటికీ, రాష్ట్ర మంత్రివర్గం వైదొలగకపోవడం శోచనీయం.

రాష్ట్ర ప్రభుత్వం పరిపాలను సవరించి ప్రారంభించి, సవరణలేక బాటిని వాయిదా వేయడంవల్ల ప్రభుత్వం చేసిన తప్పిదం బుజువైంది.

గత 12 సంవత్సరాలలో అందరికన్నా ఎక్కువ కాలంనుంచి ముఖ్యమంత్రిగా వుంటూ అంతకు పూర్వం ఆర్థిక మంత్రిగా వున్న శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలంగాణా రక్షణాలను స్వతంత్రం అమలుపరచక పోవడంవల్ల ఈ ఉద్యమం ప్రారంభమైంది. కనుక ఈ అరాచకత్వానికి కారకులైనవారు వైదొలగడం సముచితం.

శ్రీ బ్రహ్మానందరెడ్డిని బలపరచే మంత్రులు కానీ సభ్యులు వారి వారి నియోజకవర్గాలకు వెళ్ళి శాంతిభద్రతలను నెలకొల్పకపోవడానికి కారణమేమిటి? చేతకానితనమా? లేక యిష్టంలేదా? ఇలాంటి మెజారిటి వున్నందువల్ల ప్రయోజనం ఏమిటి?

రాష్ట్ర శ్రేయస్సుకన్నా తమ పదవులు ముఖ్యమని భావించడంవల్లనే ఈ అరాచక పరిస్థితి ఏర్పడింది.

దేశ భవిష్యత్తు దృష్ట్యా "ప్రత్యేక తెలంగాణా" యివ్వడం సముచితం కాదు కాబట్టి, ఈ జటిల సమస్య ఉత్పన్నం కావడానికి కారణభూతమైన శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గాన్ని బర్తరఫ్ చేసి, రాష్ట్రపతి పాలనను విధించడం ఒక్కటే పరిష్కార మార్గం కాలేదు.

ఈ విషయంలో కేంద్రం సత్వర చర్యలను గైకొని రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పుతుందని ఆశిస్తున్నాను.

కొమరగిరి కృష్ణమోహనరావు,
విభాగ కార్యదర్శి, భారతీయ జనసంఘ్,
ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం.

ఇతర లేఖలలోని ముఖ్యాంశాలు

కంచుమర్రు-అరవలి-దంతిపర్రి రోడ్డు మరమ్మతులేక అధ్వాన్నంగా వున్నదని. ఇటీవల తుపానువల్ల మరింత దెబ్బతిన్నదని. దీనికి వెంటనే మరమ్మతులుచేయాలని అరవల్లి నుంచి శ్రీ కోనాల రామకృష్ణారెడ్డి వ్రాస్తున్నారు.

తెలంగాణాలోని ఆంధ్ర ప్రాంతంవారిపై దౌర్జన్యాలు జరగడం శోచనీయమని. ఆంధ్ర రాష్ట్రంకోసం ఆందోళన జరుగుతున్నప్పుడు ఆంధ్ర, తమిళుల మధ్య ఇలాంటి ఉద్రిక్తత ఏర్పడలేదని. తెలంగాణా నాయకులు ఆంధ్ర ప్రాంతంవారిపై అత్యాచారాలు జరిగకుండా జాగ్రత్తతీసుకోవాలని గుంటూరు నుంచి శ్రీదాసిన సత్యారావు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇటీవల గుంటూరులో తుపాను బాధితులకు ప్రభుత్వం వైపు సహాయం చేయడంలో ఇళ్ళు పోయినవారికి డబ్బు యివ్వకపోవడం, పున్నవారికి డబ్బు ఎంచడం జరిగిందని. ప్రభుత్వం ఈ వివరాలను గురించి వివరించి, నిజమైన బాధితులకు సహాయం చేయాలని గుంటూరు నుంచి శ్రీ కె. సూరిబాబు వ్రాస్తున్నారు.

కరీంనగర్ జిల్లాలో పోలీస్ లాఠీ చార్జీ

ప్రజాసమితి వర్గాల విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23 — కరీంనగర్ జిల్లా జమ్మికుంట గ్రామంలో ప్రజాసమితి పటేలీర పై పోలీసులు గత శుక్రవారంనాడు లాఠీచార్జి చేయడంవలన అందుగురు విద్యార్థులు గాయపడ్డారని సమితి వర్గాలద్వారా తెలుస్తున్నది.

గాయపడిన వారినందరిని ఆస్పత్రిలో చేర్చారు. పోలీసుల లాఠీఛార్జికి నిరసనగా మరునాడు జమ్మికుంట, హుజూరాబాద్‌లో హర్తాళ్ జరిగినట్టు తెలుస్తున్నది.

ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. నరసింగరావు నేడు పోలీసుల చర్యను, ప్రత్యేకించి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ శేషగిరిరావు చర్యను తీవ్రంగా ఖండించారు.

నిషేధాజ్ఞలను ధిక్కరించినందుకు హుజూరాబాద్‌లో 120 మంది వ్యక్తులు అరెస్టయ్యారు.

తెలంగాణా ప్రాంతాన్ని విడిచిపెట్టమని ప్రజల ఆందోళన వెలువడిన్నప్పటికీ ముఖ్యమంత్రి శ్రీ వి. వి. రాజు పోలీసు బందోబస్తు తెలంగాణా సత్యాగ్రహులను నిర్బంధించినప్పుడు ఆయన పలికిన మాట అనవసరమని మాజీ శాసనసభ్యులు శ్రీ ఎ. డి. రామస్వామి నేడు తన విచారాన్ని వ్యక్తపరిచారు. తెలంగాణాలో జరుగుతున్న సంఘటనలకు హృదయం చలించిందని మంత్రి, ఇంకా తాను తెలంగాణా వాడుకుడినని ఏ మాత్రం చెప్పుకోలేదని కూడా శ్రీ రామస్వామి అన్నారు.

ప్రత్యేక తెలంగాణా కోర్కెను హనుమకొండ నగర్ సమితిలోని ఏడులాదాన్ గ్రామ సర్పంచ్ శ్రీ టి. నారాయణ బలపర్చి, తన పదవికి రాజీనామా యిస్తూ వ్యక్తాన్ని ప్రజాసమితి కార్యాలయానికి పంపించారు.

ప్రత్యేక తెలంగాణా కోర్కెను ఇంత వరకూ బలపర్చని తెలంగాణా కానీ సభ్యుల ఇళ్ళముందు "ధరణ" జరపాలని పావగుమన్నాల సంఘం నాయకుడు శ్రీ పి. వాసుదేవ్ నేడు సూచించారు.

భూమి త్వరలో నివాసయోగ్యం కాకుండా పోవచ్చునట

ఐక్యరాజ్యసమితి. జూన్ 23— మానవుడు, అతడు నిర్మించిన నగరాలు అతని దేహసంపత్తివల్ల భూమి త్వరలో నివాసయోగ్యం కాకుండ పోగల ప్రమాదమున్నది.

మానవ నివాసానికి సంబంధించిన సమస్యలపై ఐక్యరాజ్యసమితి నేడు సమర్పించిన 66 పేజీల నివేదికలో ప్రపంచానికి ఈ హెచ్చరిక చేయడం జరిగింది.

క్రికిక్కిరిసిన జనసమూహం, పట్టణ ప్రాంతాలు హెచ్చడం, సాంకేతిక సంబంధమైన యంత్రాలు అధికంకావడంవల్ల నేటి మానవుల జీవిత కాలంలోనే ప్రపంచ సంక్షోభం ఏర్పడగలదని, దానిని నివారించడానికి గట్టి ప్రయత్నాలు జరగాలని ఆ నివేదికలో పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ వి వి యన్ రావ్ జూన్ 22వ తేదీన మాట్లాడుతూ, దేశంలో న్యాయ నిర్వహణకు సరిపోనంత యంత్రాంగానికి ఎట్టి సంబంధం వుండరాదని మాచించినట్టు మెర్కొనారాయన.

"కేరళ ఐక్యసంఘటన విచ్ఛిన్నం కాబోతున్నది"

మార్క్సిస్టు నాయకుల సంయుక్త ప్రకటన

తిరువేంద్రం, జూన్ 23—

కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వం "విచ్ఛిన్నమయే స్థితికి చేరుకున్నదని, ఇట్టి విచ్ఛిన్నతవల్ల దేశవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న ప్రజాస్వామిక కాంగ్రెసేతర శక్తుల ఐక్యతకు పూరింపశక్యంకాని నష్టం సంభవించగలదు"నని మార్క్సిస్టు పార్టీ నేడొక ప్రకటనలో పేర్కొన్నది.

పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు శ్రీయుతులు ఎ. కె. గోపాలన్, ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, పి హెచ్ కనరన్, ఇ. కె. నాయనార్ ప్రభృతులు చేసిన ఈ సంయుక్త ప్రకటనను ఇక్కడి ఒక పత్రికా గోష్ఠిలో విడుదల చేశారు.

ఈ ప్రకటన మితవాద కమ్యూనిస్టు పార్టీపై పెక్కు ఆరోపణలు గావిస్తూ విన్న మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన తీర్మానాన్ని పోలివున్నది.

ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ కొన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ, అన్ని సమస్యల గురించి ప్రభుత్వంలో ఇతర పార్టీలతో చర్చలు జరిపేందుకు మార్క్సిస్టు పార్టీ సిద్ధంగా వున్నదని, అయితే ప్రకటనంగా వారు ప్రభుత్వంలో కొనసాగుతారో లేదో అనే విషయాన్ని నిర్ణయించలేదని చెప్పారు.

సంయుక్త ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు;

"మితవాద కమ్యూనిస్టుల విచ్ఛిన్నకరమైన కార్యకలాపాల పరిణామంగా కేరళలోని నేషనల్ కాంగ్రెసు శక్తుల ఐక్యతకు భంగం వాటిల్లుతున్నది. అందుచేత, వీరు తమ కార్యకలాపాలను సరైన విధంగా మార్చుకొని ఐక్యసంఘటన ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అనుకూల వాతావరణం ఏర్పరచే విధంగా వ్యవహరించవలసిన నిమిత్తం దేశవ్యాప్తంగా గల ప్రజాస్వామ్య ఉద్యమానికి చెందిన పెద్దలంతా తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

పత్రికా గోష్ఠికి శ్రీయుతులు గోపాలన్, కనరన్, నాయనార్ కూడా హాజరైనప్పటికీ శ్రీ నంబూద్రిపాద్ మాత్రమే అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

కేరళ ఐక్యసంఘటనలో పార్టీ పెత్తందారీ తనం: శ్రీ అబ్దుల్లా కోయా వివరణ

కాలికట్, జూన్ 23— కేరళ ఐక్య సంఘటనలోని ఏ పార్టీ అయినా ఇతర పార్టీలపై పెత్తనం చెలాయించడాన్ని తన పార్టీ ఎంతమాత్రం అంగీకరించదని పార్లమెంటు సభ్యులు, కేరళ రాష్ట్ర ముస్లింలీగ్ ఉపాధ్యక్షులు అయిన శ్రీ టి. ఎ. అబ్దుల్ కోయా స్పష్టంచేశారు.

ఒకవేళ అట్టి ప్రయత్నం జరిగితే ఆ పార్టీపట్ల ముస్లింలీగ్ తన వైఖరిని పునః పరిశీలించవలసి వస్తుందని శ్రీ కోయా చెప్పారు.

మితవాద కమ్యూనిస్టులను, భారత సోషలిస్ట్ పార్టీని సమర్థించడాన్ని ముస్లింలీగ్ కొనసాగిస్తే లీగ్‌పట్ల మార్క్సిస్టులు తమ వైఖరిని "పునః పరిశీలించ" గలరని రవాణా మంత్రి శ్రీ ఇ. కె. ఇంబిచిబావా ఇటీవల చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, ఇటి పునః పరిశీలనా వ్యాపారం "వన్ వేట్రాఫిక్" వంటిది కాదు అని శ్రీ అబ్దుల్లా కోయా అన్నారు.

"సరిగా ఇతరులు తప్పులను వేలెత్తి చూపే మార్క్సిస్టులు తమ తప్పులను ఇతరులు చూపితే ఒక రకమైన పెత్తందారీ వైఖరిని అవలంబించాలని సంకల్పిస్తారు. ఇది వారికి మంచిదికాదు" అని శ్రీకోయా హెచ్చరించారు.

జాకిర్ హుస్సేన్ స్మృతికి మధ్యప్రదేశ్ అసెంబ్లీ జోహారులు

భోపాల్ జూన్ 23 — మధ్యప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాలం సమావేశం ప్రారంభం రోజున నేడు డాక్టర్ జాకిర్ హుస్సేన్ స్మృతికి జోహారులర్పించింది.

ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్‌చరణ్ శుక్లా ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఆమోదించింది. తదనంతరం ఇతర కార్యకలాపాలు రేపటికి వాయిదా పడ్డాయి.

సభలోని వివిధ పార్టీల సభ్యులు స్వర్గీయ రాష్ట్రపతికి వితాళార్పించారు.

అంతకు ముందు ఇరువురు కొత్త సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

12 రోజులు మాత్రమే జరిగే ఈ సమావేశాలలో అధిక భాగం 1968-69 బడ్జెట్ ప్రతిపాదనలకు అవకాశం కల్పిస్తాయి.

బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థిక మంత్రి శ్రీ కె.ఎన్. దూబే రేపు సభకు సమర్పిస్తారు.

రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థి సమస్య

పోటీ చేస్తామని వెయ్యి మంది ముందుకు వచ్చారట

న్యూఢిల్లీ, జూన్ 23 — భారత రాష్ట్రపతి పదవి పోటీకి కాంగ్రెసు పార్టీ అభ్యర్థి ప్రతిపాదన విషయంలో తనకు పూర్వాభిప్రాయాలు లేవని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప విన్న ఇక్కడ విలేకరులకు విశదపరచారు.

"సముచితమైన ఎవరిపేరునైనా స్వీకరించడానికి సిద్ధంగావున్నాను" అని అయన అన్నారు. ఈ సమస్యలో రాజకీయాలను తీసుకొని రావడాన్ని ఆయన విమర్శించారు.

భారత రాష్ట్రపతి పదవికి పోటీచేస్తామంటూ వెయ్యిమందికి తక్కువ కాకుండా తనకు ఉత్తరాలు రానినట్టు శ్రీ నిజలింగప్ప చెప్పారు.

ఆ ఉత్తరాలు వదవడానికి ఎంతో ఆసక్తిగలిగినవి వున్నాయని ఆయన పేర్కొన్నారు. ఒకరికి చాలా దూరపు దిగ్గజం వుండగా మరొకరు దేశంలోకల్లా కడు వృద్ధుడైనందువల్ల అలా కొరినట్టు ఆయన వివరించారు.

కాంగ్రెసు అభ్యర్థి పేరుపై జులై 15 కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశంలో నిర్ణయం జరుగుతుంది.

ఇసుక తుపాను వల్ల బిమర్లాయ్ స్టేషన్ వద్ద రైలు నిలిపివేత

రైలుమార్గంపై ఆరు అడుగుల ఇసుక

హోమా రబ్

శక్తివంతమైనది + దర తక్కువైనది

బాగు సివాలికి

60 సంవత్సరములు పైగా

అతంచే ఉపయోగించ బడినది

హోమా-ఆయిల్-నట్-జాక్ హేమర్

పిలిపోప్స్ కలుపు

బావ వగైరాలకు

ఆఫీసు లో ఎక్స్. 5[illegible] మద్రాసు

లో. ఎక్స్. 1[illegible]60, పోస్టు-16

వాయిదాలపై ట్రాన్సిస్టర్లు

ప్రపంచప్రసిద్ధి పొందిన "నేషనల్ 70" 3 బాండ్ ఆర్ పరల్లు పోర్టబుల్ ట్రాన్సిస్టర్లు గ్యారంటీతో నెలకు రు. 10/-ల వాయిదా పద్ధతిపై పొందండి. ప్రతి గ్రామము, నగరమునకు పంపగలము. వ్రాయండి:

COOPEX INDIA (AJV-33)
P Box 1616, Delhi-6.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

మా గుమస్తా శ్రీ చుండూరి అంతయ్య గారి కుమారుడు రామకృష్ణ కంఠప్రసాద్ మా కొట్లో మానుకుని మా అనుమతి లేకుండా రశీదు పుస్తకము 21-6-69న దొంగిలించి పరారి అయినాడు. కాబట్టి మా కొట్లకు సంబంధించిన ఎలాంటి లావాదేవీలు అతనితో జరుపకూడదు. అటుల జరిపినచో మాకు ఎలాంటి బాధ్యత లేదని యిందుమూలముగ తెలియపరచడమైనది.

వద్దా టెక్స్ టైల్స్,
హోల్ సేల్ క్లాత్ మర్చంటు,
21-6-69 నరసాపురం, తెనాలి.

కావలెను

అగ్రికల్చరల్ డిపార్టుమెంటులో ఫీల్డు మెన్ (గ్రేడు-2) గను. రిమాన్ స్కేలు మెట్రిక్యులేషనుగను. హైస్కూల్సునందు క్రాఫ్టు టీచర్లుగను పనిచేసి నెలకి రు. 130 నుండి రు. 180 వరకు సంపాదించుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు జరుపు అగ్రికల్చర్ కోర్సులకు శిక్షణ పొందు నిమిత్తం శివ తరగతి ప్యాస్, ఎస్. ఎస్. ఎల్. సి., పి. యు. సి. ప్యాస్ (లేక) ఫెయిల్ అయిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణ 4 నెలలు. స్టయిపెండ్సు కలవు. కాకినాడ, వైజాగ్, గుంటూరు, కడప మొదలగు నెందర్సులో చేరదలచుకున్న దిగువ అడ్రసుకు పూర్తి వివరములు, అప్లికేషన్లకుగాను రు. 1 M O. చేయవలెను.

ప్రిన్సిపాల్,
ఎస్.ఎస్.పి.ఎల్. [illegible] ఇన్స్టిట్యూట్,
మెయిన్ రోడ్డు, అమలాపురం. (తూగోజి)

ఎడ్యుకేషనల్

కాకరపర్తి భావనారాయణ కళాశాల,
ఏలూరు వారి.

రెండు మరియు మూడు సంవత్సరముల డిగ్రీ క్లాసు విద్యార్థులకు కళాశాల పునః ప్రారంభం 20-6-1969.

కళాశాలలో దీగువ తెలియపర్చబడిన కోర్సులలో చేరవ జరుగును:

1. రెండు సంవత్సరముల ఇంటర్మీడియెట్ కోర్సు
2. ప్రీ యూనివర్సిటీ కోర్సు
3. బి ఎ., బి ఎస్సి., మరియు బి. కామ్.

క్వాలిఫైయింగ్ పరీక్ష పలితాలు ప్రకటించిన దినం 12 రోజులలోపు ప్రవేశము కొరకు దరఖాస్తులు కళాశాల ఆఫీసులో తీసుకోబడును.

దరఖాస్తు ఫారము మరియు ప్రాస్పెక్టసు లకు రు 3/-లు నగదుగా గాని లేదా మని ఆర్డరుద్వారా గాని చెల్లించి కళాశాల నుండి పొందవచ్చును. ప్రతి దరఖాస్తునకు స్వంత చిరునామా కల్గి 0.35పై. పోస్టేజి స్టాంపులు అంటించిన కవరు జతపరచవలయును. - యస్. సుందరం, ప్రిన్సిపాల్.

ఎడ్యుకేషనల్

శ్రీ ముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నిక్, తణుకు (ప.గో.జిల్లా)

1969-70 సంవత్సరమునకు, సివిల్, మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులలో ప్రవేశమునకు నిర్ణీత ఫారములో వున్న దరఖాస్తు ఫారములు 10-7-1969 వ తేదీ వరకు ప్రిన్సిపాల్ చే తీసుకొనబడును. ఒక్కొక్క బ్రాంచికి ఒక్కొక్క సెట్టుకు రు. 1/- చెల్లించిన ప్రాస్పెక్టసు మరియు దరఖాస్తు ఫారము పంపబడును. సివిల్, మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ మూడు కోర్సులకు విడివిడిగా దరఖాస్తు ఫారములు వుండాలి. దరఖాస్తు ఫారముల ఖరీదు [illegible] ద్వారా మాత్రమే చెల్లించాలి.

దరఖాస్తు ఫారము కొరకు తపాలా దరఖాస్తుతో పాటు పంపవలసినవి:

i) 23×10 సెం. మీ. సైజు [illegible] 15 పైసల పోస్టేజి స్టాంపులు అంటించి స్వంత చిరునామా కల్గి నత్తవడు.

ii) దరఖాస్తు ఫారము కొరకు చెల్లించిన మనీఆర్డరు రశీదు.

iii) బ్రాంచి పేరు బ్రాంచికి దరఖాస్తు [illegible] తీరుకుండా విపరముగా తెలిపి ఉత్తరము.

NB: కావలసిన కనీస విద్యార్హత [illegible] హైస్కూల్ లెక్కలలో ఎస్. ఎస్. ఎల్. సి. లో X బాసు (లేదా సమానమైనది) [illegible] వుండాలి. లేదా బై ఫరీ కేటెగిరీస్ [illegible] ఇంజనీరింగ్. ప్రిన్సిపాల్.

దక్షిణ వియత్నాం రాజకీయ భవితవ్యం

ప్రెసిడెంట్ థియూ ప్రకటన చేసే అవకాశం లేదట

సైగాన్, జూన్ 23 — దక్షిణ వియత్నాం రాజకీయ భవితవ్యం నిమయమై "ఎన్నికలకి" ఇటి ప్రకటన చేయాలని ప్రెసిడెంట్ గుయాన్ వాన్ థియూ యోచించడం లేదని ప్రెసిడెంట్ అధికార ప్రతినిధి ఒకడు స్పష్టం చేశాడు.

వచ్చేసాదాది ఎన్నికల నిర్వహణకు ఒక సలహా మండలిని నెలకొల్పడంతోపాటు వియత్నాంలో రాజకీయ పరిష్కారం కుదుర్చుకోడానికి ప్రెసిడెంట్ థియూ ఒక పథకాన్ని రూపొందిస్తున్నట్లు వచ్చిన వార్తలను ఆయన ఖండించాడు.

"ఆ వార్తలు పూర్తిగా నిరాధారమైనవి" అని ఆయన అన్నాడు.

అట్టి పథకానికి ప్రెసిడెంట్ థియూ తుదిరూపమిస్తున్నారని. వచ్చే వారంలో ప్రకటించగలరని విశ్వసనీయ వర్గాలు తెలియజేసిన 36 గంటల తరువాత ఈ ఖండన వచ్చింది.

గత వారంలో మంత్రివర్గ సహచరులతో ప్రెసిడెంట్ థియూ జరిపిన చర్చలు, దక్షిణ వియత్నాం రాజకీయ భవితవ్యానికి సంబంధించిన కావని ఆయన చెప్పాడు.

ప్రెసిడెంట్ థియూ వివరణ

దక్షిణవియత్నాం పాయుధ దళాలు ఇప్పుడు అవసరమైన పూర్తి బలాన్ని సమకూర్చుకొన్నాయని. యుద్ధరంగంలో బృహత్తరమైన బాధ్యతను స్వీకరించడానికి సన్నద్ధంగా వున్నాయని ప్రెసిడెంట్ గుయెన్ వాన్ థియూ విన్న ఒక ఉత్సవంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ థియూ తన ప్రసంగంలో రాజకీయాలను గురించి ప్రస్తావించాడు.

వియత్నాం యుద్ధంపట్ల అమెరికా విధానం

వాషింగన్, జూన్ 23—వియత్నాం యుద్ధంలో అమెరికా విధానంలో ఎట్టిమార్పు రాలేదని ప్రెసిడెంట్ నిక్సన్ తమకు నట్టు జెప్పినట్టు చైర్మన్ శ్రీ జె. డబ్ల్యు. ఫుల్ బ్రైట్ విన్న సెనెట్ విదేశ వ్యవహారాల కమిటీ సమావేశంలో చెప్పారు.

వియత్నాం కొత్త పరిణామాలను గురించి సెనెట్ విదేశ వ్యవహారాల కమిటీ చర్చించగలదని ఆయన ప్రకటించాడు.

మద్రాసు రేవులో లాంచి ప్రమాదం

బ్రిటిష్ ఫ్రైటర్ నావ ప్రొపెల్లరుతో ఢీకొన్న కారణంగా

మద్రాస్, జూన్ 23— మద్రాస్ రేవుకు చెందిన పైలట్ లాంచి మొన్న రేవు వెలుపల బ్రిటిష్ ఫ్రైటర్ నావ ప్రొపెల్లరుకు గుద్దుకొని మునిగిపోయింది.

లాంచీలో గల ఆరుగురు వ్యక్తులు రక్షించడం జరిగింది. వారిలో ఒకరికి గాయాలు తగిలాయి.

మద్రాస్ పైలట్ మెరైన్ శాఖ ఈ సంఘటనపై దర్యాప్తు జరుపుతున్నది.

నత్తూరు నుంచి తమిళనాడు అసెంబ్లీకి జరగనున్న ఉపఎన్నికలో రైట్ కమ్యూనిస్టు అభ్యర్థిని మార్క్సిస్టులు బలపరచనున్నట్లు మద్రాసు వార్త.



మొన్న ఢిల్లీలో మరణించిన ఎయిర్ మార్షల్ రాజారామ్ ఖౌతికి కాయాన్ని ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలకు తీసుకుని వెడుతున్న దృశ్యం. రక్షణ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌ను చిత్రంలో చూడవచ్చు.

ఫ్రాన్సు కొత్త మంత్రివర్గం

కీలకమైన మంత్రిత్వశాఖలు యూరప్ సమైక్యతా వాదులకు అప్పగింత

అనేకమంది సనాతన గాలిస్టులకు స్వస్తి: తీవ్ర విమర్శలకు గురైన సమాచార శాఖ రద్దు

పారిస్, జూన్ 23—ఫ్రెంచి మంత్రివర్గంలో ప్రధానమైన పదవులలో యూరోప్ సమైక్యతకు అనుకూలురైన వ్యక్తులను నియమించి, తన ప్రతిపక్షం ప్రెసిడెంట్ జార్జి పాంపిడో నిన్న నిలబెట్టుకున్నారు.

సనాతన గాలిస్టులకు కీలకమైన పదవులను ఇవ్వడం జరగలేదు.

గాలిస్టులపొత్తుతో ఏర్పాటయిన ఇండిపెండెంట్ రిపబ్లికన్ పార్టీ నాయకుడు శ్రీవాలరీ గిస్కార్డ్ డెస్టెయింగ్‌కు కొత్త ప్రభుత్వంలో అత్యంత కష్టమైన — ఆర్థిక మంత్రిత్వ శాఖను అప్పగించారు.

యూరప్ అనుకూలవాదానికి చెందిన శ్రీ మారీస్ స్కూమాన్‌ను విదేశాంగ మంత్రిగా నియమించారు. ఈగల ఈ పదవిని గాలిస్టు మైఖేల్ డెబే నిర్వహించారు.

శ్రీ డెబేకు ఇప్పుడు రక్షణ శాఖను అప్పగించారు.

మంత్రివర్గంనుంచి అనేక సనాతన గాలిస్టులను వైదొలగించడంతోపాటు, గాలిస్టు పాలనలో తీవ్ర విమర్శలకు గురైన సమాచార మంత్రిత్వ శాఖను ప్రెసిడెంట్ పాంపిడో రద్దుచేశారు.

ప్రభుత్వ అధ్యక్షుడిగా రేడియో సర్వీసుల అజమాయిషీ నిమయమై ముఖ్యంగా సమాచార మంత్రిత్వశాఖ తీవ్రమైన విమర్శలకు గురైనది. ఈ సర్వీసులను ఇప్పుడు పలుగణాభివృద్ధిశాఖ మంత్రిత్వశాఖకు అప్పగించారు.

ప్రెసిడెంట్ పాంపిడో అభిమతం గురించి కొత్త మంత్రుల దాబిలా సూచిస్తున్నప్పటికీ ఫ్రాన్సు కొత్త పాలకుడు ఎంత వరకు స్వయంగా విధాన నిర్ణయం చేయగలరు? తన మంత్రులకు ఎంతమేరకు స్వేచ్ఛ ఇవ్వగలరు? అన్న సందేహాలు ఇంకా మిగిలివున్నవి.

1962 నుంచి 1968 వరకు ప్రధానిగా వ్యవహరించిన శ్రీ పాంపిడో ఇప్పుడు జనరల్ డిగోల్‌కంటె అత్యంత క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొనవలసిరాగలదని ఇక్కడి రాజకీయవివరణలు అభిప్రాయపడుతున్నారు.

సనాతన గాలిస్టులకు కీలకమైన పదవులను ఇవ్వడం జరగలేదు.

గాలిస్టులపొత్తుతో ఏర్పాటయిన ఇండిపెండెంట్ రిపబ్లికన్ పార్టీ నాయకుడు శ్రీవాలరీ గిస్కార్డ్ డెస్టెయింగ్‌కు కొత్త ప్రభుత్వంలో అత్యంత కష్టమైన — ఆర్థిక మంత్రిత్వ శాఖను అప్పగించారు.

యూరప్ అనుకూలవాదానికి చెందిన శ్రీ మారీస్ స్కూమాన్‌ను విదేశాంగ మంత్రిగా నియమించారు. ఈగల ఈ పదవిని గాలిస్టు మైఖేల్ డెబే నిర్వహించారు.

శ్రీ డెబేకు ఇప్పుడు రక్షణ శాఖను అప్పగించారు.

మంత్రివర్గంనుంచి అనేక సనాతన గాలిస్టులను వైదొలగించడంతోపాటు, గాలిస్టు పాలనలో తీవ్ర విమర్శలకు గురైన సమాచార మంత్రిత్వ శాఖను ప్రెసిడెంట్ పాంపిడో రద్దుచేశారు.

ప్రభుత్వ అధ్యక్షుడిగా రేడియో సర్వీసుల అజమాయిషీ నిమయమై ముఖ్యంగా సమాచార మంత్రిత్వశాఖ తీవ్రమైన విమర్శలకు గురైనది. ఈ సర్వీసులను ఇప్పుడు పలుగణాభివృద్ధిశాఖ మంత్రిత్వశాఖకు అప్పగించారు.

ప్రెసిడెంట్ పాంపిడో అభిమతం గురించి కొత్త మంత్రుల దాబిలా సూచిస్తున్నప్పటికీ ఫ్రాన్సు కొత్త పాలకుడు ఎంత వరకు స్వయంగా విధాన నిర్ణయం చేయగలరు? తన మంత్రులకు ఎంతమేరకు స్వేచ్ఛ ఇవ్వగలరు? అన్న సందేహాలు ఇంకా మిగిలివున్నవి.

1962 నుంచి 1968 వరకు ప్రధానిగా వ్యవహరించిన శ్రీ పాంపిడో ఇప్పుడు జనరల్ డిగోల్‌కంటె అత్యంత క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొనవలసిరాగలదని ఇక్కడి రాజకీయవివరణలు అభిప్రాయపడుతున్నారు.

పంజాబు యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువు

చట్టవిరుద్ధమని కేంద్ర న్యాయశాఖ అభిప్రాయం

యూనివర్సిటీ అధికారంక్రిందగల ప్రాంతాన్ని తగ్గించడం, అనుబంధ కళాశాలలను బదిలీచేయడం సరికాదని వివరణ

చండీగఢ్, జూన్ 23 —

పంజాబ్ యూనివర్సిటీ అధికారం క్రిందవున్న ప్రాంతాన్ని 11 జిల్లాల నుంచి ఏడు జిల్లాలకు తగ్గిస్తూ, ఆ యూనివర్సిటీకి అనుబంధంగావున్న 19 కాలేజీలను పాటియాలాలోని పంజాబీ యూనివర్సిటీకి బదిలీచేస్తూ పంజాబ్ ప్రభుత్వం చేసిన ప్రకటన "చట్టవిరుద్ధమ"ని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ అభిప్రాయ పడుతున్నది.

న్యాయశాఖ అభిప్రాయాన్ని కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి గత వారంలో న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో వెల్లడించినట్లు పంజాబ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ సూరజ్‌భాను మీడియా విలేకరులు గోష్ఠిలో తెలిపారు.

ఢిల్లీలో జరిగిన సమావేశంలో పంజాబ్ ప్రభుత్వం, పంజాబ్ యూనివర్సిటీ, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, కేంద్ర హోం, న్యాయ, విద్యా శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశానికి విద్యాశాఖ కార్యదర్శి అధ్యక్షత వహించారు.

[illegible] ప్రభుత్వ ప్రకటనను నవాలు చేస్తూ ఎట్టి రిట్ పిటిషన్ వేయవలదని కేంద్రం పంజాబ్ యూనివర్సిటీకి సలహా యిచ్చినట్లు శ్రీ సూరజ్‌భాను చెప్పదీంచారు. యూనివర్సిటీ సెనెటికేట్ కేంద్రం సలహాను అమలుపరిచిందని ఆయన చెప్పారు.

ప్రస్తుతం ఇది కేంద్రం, రాష్ట్రాల మధ్య రాజకీయ ప్రయోజనాలతో కూడిన సంబంధాల సమస్యగా పరిణమించింది, అది ఆ ఇరువురి మధ్యనే తేలవలసివున్నది. అని శ్రీ సూరజ్‌భాను అన్నారు.

పంజాబ్ ప్రభుత్వం ప్రకటనవల్ల యూనివర్సిటీకి ఆర్థిక, పరిపాలనా సంబంధమైన సమస్యలు ఎదురుకాగలవని ఆయన పేర్కొన్నారు. జూన్ 30 వ తేదీ నుంచి ప్రభుత్వ ఉత్తరువు అమలులోనికి వస్తుంది. ఆ సమయానికి కొన్ని పరీక్ష పరిణామాలు మిగిలివుంటాయి. కనుక అప్పుడది ఒక సమస్యగా పరిణమించే ప్రమాదం వున్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వం చేసిన ఉత్తరువు పంజాబ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని ఉల్లంఘించే విధంగావున్నదని వైస్-చాన్సలర్ అన్నారు.

పంజాబ్ ప్రభుత్వంతో సంప్రదించకుండా కొనసాగించాలనే సంకల్పం యూనివర్సిటీ నిర్ణయించిందని ఆయన అన్నారు.

బృహస్పతి పరిశోధనకు రష్యా ప్రయత్నం

మాస్కో, జూన్ 23—సూర్యమండలంలోకెల్లా పెద్దదీ ఉపగ్రహసహితమైన బృహస్పతికి మానవసహితమైన రోదసీ నౌకను పంపడానికి గల అవకాశాల గురించి సోవియెట్ యూనియన్ పరిశీలిస్తున్నది. కాని ఈ విషయంలో ఎదుర్కొనగల చిక్కులు ప్రస్తుతానికి అధిగమించదగినవి కావచ్చు.

రష్యన్ రోదసీ పరిశోధన కార్యక్రమం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ యూరీ కె. చోడరెవ్ ఇక్కడ మాట్లాడుతూ, బృహస్పతి యాత్ర జరపడానికి కావలసినంత ఇంధనాన్ని ఏ విధంగా తీసికొని వెళ్ళాలన్న సమస్యను పరిష్కరించడానికి సోవియెట్లు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

56 వేల రైల్వే వ్యాగన్ల కోసం సోవియెట్ ఆర్డర్

న్యూఢిల్లి, జూన్ 23 — తమకు భారత దేశంలో తయారైన 56 వేల రైల్వే వ్యాగన్ల కావాలన్న సోవియెట్ ఆర్డర్ వలిందగలదన్న ఆశాభావాన్ని ప్రభుత్వ వాణిజ్యసంస్థ ప్రతినిధి వెల్లడించారు.

ధర విషయంలో సంప్రతింపులు జరుగుతున్నాయని మొత్తం వ్యవహారం పూర్తి అయేటప్పటికి మరికొంత కాలం పట్టవచ్చునని ప్రతికా విలేకరులతో మాట్లాడుతూ వాణిజ్య సంస్థ ప్రతినిధి వివరించారు.

భారత ప్రభుత్వం చెప్పిన ధర అంతర్జాతీయ మార్కెట్ ధరకంటె చాలా అని ఆయన పేర్కొన్నారు.

ఇరాన్‌నుంచి రైల్వే వ్యాగన్ల కోసం ఇటీవలే ఆర్డర్స్ అందినట్లు ఆయన చెప్పారు.

ఇండియా-జపాన్ దేశాల మధ్య సహకారం

టోక్యో, జూన్ 23 — ప్రధాని ఇందిరాగాంధీ జపాన్ సందర్శన సందర్భంగా ప్రముఖ జపనీస్ జాతీయ దినపత్రిక ఉభయ దేశాలమధ్య బలమైన ఆర్థిక, రాజకీయ సంబంధాల అభివృద్ధికి కృషిచేయాలని సూచించింది.

ఇందుకు ఇరుపక్షాలు కృతనిశ్చయంతో పనిచేయాలని "అకాహిస్కిబున్" పేర్కొన్నది.

ఆగ్నేయ ఆసియాపట్ల జపాన్ తన దౌత్యవిధానాన్ని పునఃపరిశీలించవలసిన సమయం ఆసన్నమయిందని ఆ పత్రిక పేర్కొన్నది. ఆగ్నేయ ఆసియాపై తమ ప్రభావం విస్తరించేయడానికి రష్యా, అమెరికా, కమ్యూనిస్టు చైనా ప్రయత్నిస్తున్నాయని ఆ పత్రిక వివరించింది.

ప్రాంతీయ సహకారాన్ని అభివృద్ధి పరచడానికి జపాన్ కృషి చేయాలని ఆ పత్రిక సూచించింది.

తాత్కాలిక రాష్ట్రపతితో టునీషియా విదేశాంగ మంత్రి భేటీ

న్యూఢిల్లి, జూన్ 23 — టునీషియా విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ హబీబ్ చార్బీబా విన్న ఉదయం తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకున్నారు.

శ్రీ చార్బీబా శ్రీ గిరితో దాదాపు 15 నిముషాలపేపు చర్చలు జరిపారు.

బీహారు నూతన మంత్రివర్గం

ఎస్. ఎస్. పి., జనసంఘ్, పి. ఎస్. పి., కమ్యూనిస్టు పార్టీలు చేరే అవకాశం

పాట్నా, జూన్ 23—కొత్తగా ఏర్పాటయిన రాష్ట్ర మంత్రివర్గంలో వామపక్ష పార్టీలు ఎస్. ఎస్. పి. జనసంఘ్ కమ్యూనిస్టుపార్టీ, పి. ఎస్. పి. ల నీహారు శాఖలు పాల్గొనగలవన్న వార్తను కొట్టివేయడానికి వీలులేదు.

నాన్‌కాంగ్రెస్ యునైటెడ్ ఫ్రంట్‌లోని పార్టీల సమావేశంలో మంత్రివర్గంలో చేరే విషయమై జూలై 15 నాటికి నిర్ణయించుకోవాలని పై వామపక్ష పార్టీల ప్రతినిధులను కోరారు.

శ్రీ భోలాలాల్ జా ఇంటిలో జరిగిన ఈ సమావేశానికి శ్రీయుతులు కర్పూరీ ఠాకూర్, లోలా ప్రసాద్ సింగ్, ప్రభృతులు పలువురు హాజరయారు.

ఇండియాకు గోధుమ సరఫరా

అమెరికా అంగీకారం

వాషింగ్టన్, జూన్ 23—దాదాపు 19,400 మెట్రిక్ టన్నుల ఎర్రగోధుమను కొనుగోలు చేయడానికి మొన్న ఇండియాకు అమెరికా అనుమతి నిచ్చింది. క్రిందటి డిసెంబర్‌లో వంతకాలు చేసిన పి. ఎల్. 480 ఒప్పందాన్ని అనుసరించి తన కు లభించవలసిన నిధులలో మిగిలినవాటిని ఈ అవసరాల నిమిత్తం ఇండియా వినియోగించుకోవగలదు.

ఇండియా జూన్ 27 నుంచి జూలై 31వ తేదీలోగా అమెరికా గోధుమను కొనుగోలు చేయవచ్చు. దాన్ని ఆగస్టు ఆఖరునాటికి ఇండియా దిగుమతి చేసికోవలసివుంటుంది.

అమృత్‌సర్‌లో శంకరాచార్య వ్యతిరేక ప్రదర్శన

అమృత్‌సర్, జూన్ 23— నిన్న సాయంత్రం ఇక్కడ పూరీశంకరాచార్య నగర జరిగిన గోల్బాగ్ మైదానంలో జరిగిన సభలో సమీపంగా దాదాపు 600 మంది హరిజనులు నల్ల జెండాలు ప్రదర్శన జరిపారు.

ఈ మైదాన్ గేట్లవద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. మైదాన్ లోపలికి ప్రవేశించకుండా ప్రదర్శకులను నిరోధించారు.

ప్రదర్శకులు శంకరాచార్య వ్యతిరేక నినాదాలు చేశారు.

శంకరాచార్య ఈ నగరలో ప్రవచనిస్తూ, హరిజనుల వల్ల తనకు ద్వేషంలేదని, వారు హిందూ సమాజంలో ఒక భాగమేనని పేర్కొన్నారు.

కాను సాగిస్తున్న గోహత్య వ్యతిరేక ఉద్యమాన్ని దెబ్బతీయడానికి కాంగ్రెసు వాదులు తన హరిజన సోదరులను పెడదోవ పట్టించారని ఆయన ఆరోపించారు.

ఇండియా తన సమస్యలను పరిష్కరించుకొనడానికి హింసాత్మక రోదనలను అనుసరించకపోతే, రాజకీయంగా ఆర్థికంగా, సాంఘికంగా అది మనుగలదని ఆయన అన్నారు.

స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం

మద్రాసులో ప్రారంభం

మద్రాసు, జూన్ 23— స్వతంత్రపార్టీ జాతీయ కార్యవర్గం, సెంట్రల్ పార్లమెంటరీ బోర్డు సమావేశాలు నిన్న ఇక్కడ ప్రారంభమైనాయి.

స్వతంత్రపార్టీ, భారతీయ క్రాంతిదళం విలీనీకరణ సమస్య నిన్నటి చర్చలలో ప్రస్తావనకు రాలేదు.

భారతీయ క్రాంతిదళ ప్రధానకార్యదర్శి శ్రీ ప్రకాష్‌వీరభద్ర స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశంలో పరిశీలకుడుగా పాల్గొనడానికి ఇక్కడికి వచ్చాడు. ఈయన శ్రీ రాజగోపాలాచారితో సమావేశం జరిపారు.

నిన్నటి సమావేశంలో ఉన్న ఎన్నికల పలితాలను సమీక్షించారు. రాష్ట్రపతి పదవికి జరగనున్న ఎన్నిక సమస్య కూడా చర్చకు వచ్చింది.

డాక్టర్ జాకిర్ హుస్సేన్ మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ ఈ సమావేశం తీర్మానించింది.

నదిలో పడవ మునక: వంద మంది సైనికుల మృతి

కాలిఫోర్నియా జూన్ 23 — మెక్సికోలో వేగంగా ప్రవహించే కొలొరాడో నదిని ఒక మోటారు పడవలో దాటడానికి యత్నించిన పోర్చుగీస్ సైనికులలో వందమందికిపైగా నదిలో మునిగి మరణించినట్లు ఇంటర్నేషనల్ వార్తా సంస్థ వెల్లడించింది. నిన్న ఈ ఘటన తెలియవచ్చింది.

సూయెజ్ వద్ద తిరిగి భీషణ సమరం ప్రజ్వలన

రాకెట్లతోను, టాంకులతోను దాడులు

మంత్రివర్గ సహచరులతో ప్రెసిడెంట్ నాసర్ చర్చలు

కయిరో, జూన్ 23—

సైనిక చర్యలను గురించి సమీక్షించడానికి ప్రెసిడెంట్ నాసర్ అధ్యక్షతన ఈజిప్టు మంత్రివర్గం కయిరోలో నిన్న రాత్రి సమావేశం జరుపుతున్న సమయంలో సూయెజ్ కాల్వవద్ద ఇజ్రాయెల్, ఈజిప్టు సేనల మధ్య భీషణ సమరం ప్రజ్వరిల్లింది.

శతఘ్నులు, రాకెట్ ప్రయోగ యంత్రాలు, టాంకులతో యుద్ధం జరిగింది.

ఇజ్రాయెల్‌కు పెద్ద ఎత్తున నష్టాలు సంభవించినట్లు సైనిక ప్రతినిధి ఒకడు తెలిపాడు. ఇజ్రాయెల్ దాడులను ఈజిప్టు సేనలు త్రిప్పి కొట్టినట్లు ఆయన తెలియచేశాడు.

భారతీయ కాలమాన ప్రకారం నిన్నరాత్రి 10—10 గంటలకు సూయెజ్‌నుంచి కంటూరా వరకు గం. 55 మైళ్ళ పరిధిలో ఈ యుద్ధం ప్రజ్వరిల్లినట్లు ఆయన చెప్పాడు.

మంత్రివర్గ సభ్యులతో ప్రెసిడెంట్ నాసర్ చర్చలు

మూడుగంటలపాటు జరిగినమంత్రివర్గం సమావేశంలో, మధ్యప్రాచ్య సంక్షోభం విషయమై ఇటీవల తాను జరిపిన చర్చల వివరాలను ప్రెసిడెంట్ నాసర్ వివరించారు.

జోర్డాన్ గ్రామంపై ఆరు ఇజ్రాయెల్ విమానాలదాడి

ఆరు ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు, రాకెట్లు, మరణపాశములతో నిన్న జోర్డాన్‌కు చెందిన కాయ్యా గ్రామంపై దాడి చేసినట్లు జోర్డాన్ సైనిక ప్రతినిధి ఒకడు తెలిపాడు.

భారతీయ కాలమానం ప్రకారం నిన్న ఉదయం 11.30 గంటలకు ప్రారంభమైన ఈ దాడి 45 నిమిషాల తరువాత ఆగిపోయింది.

జోర్డాన్ విమాన విధ్వంసక శతఘ్నులు ఇజ్రాయెలీ విమానాలపై కాల్పులు జరిపి, వాటిని పారద్రోలినట్లు ఆయన తెలిపాడు.

ఈ సంఘటనలో ఇద్దరు జోర్డాన్ సైనికులకు గాయాలు తగిలాయి.

ఈజిప్టుచే గెరిల్లాల దాడులు తిరిగి ప్రారంభం

దాదాపు ఆరునెలల విరామం తరువాత ఈజిప్టు తిరిగి గెరిల్లాల దాడులను సూయెజ్ కాల్వ ప్రాంతంలో ప్రారంభించింది. రెండు ఈజిప్టు గెరిల్లా దళాలు ఇజ్రాయెల్ ఆక్రమణలో వున్న సూయెజ్ కాల్వ పశ్చిమ ప్రాంతానికి చొచ్చుకుని వెళ్ళి, ఇజ్రాయెల్ దళాలకు పెద్ద ఎత్తున నష్టం కలుగ చేసినట్లు అధికారి ప్రతినిధిచెప్పాడు.

ఇజ్రాయెల్ ప్రకటనకు ఈజిప్టు తిరస్కృతి

ఇజ్రాయెల్ సైనికులు గత రాత్రి సూయెజ్‌కు దక్షిణంగా వాలుగు మైళ్ళ దూరంలో వున్న నపైక్య ఆరబ్ రిపబ్లిక్ నౌకాదళ రాడార్ కేంద్రాన్ని ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ చేసిన ప్రకటనను ఈజిప్టు ఖండించింది.

మత ప్రాతిపదికపై జీలాలను విభజించడానికి వ్యతిరేకంగా ఆందోళన జరిపారని జూన్ 22 వ తేదీన జరిగిన విద్యార్థి నదమ్ము నిర్బంధించినట్లు కొచ్చిన్ వార్త.

ఎస్. ఆర్. వి. బి. ఎస్. జి. బి. మహారాణి కళాశాల, పెద్దాపురం

1969 జూలై 2 వ తేదీన పునః ప్రారంభం

రెండు సంవత్సరాల ఇంటర్‌మీడియట్ కోర్సు, ప్రీ-యూనివర్సిటీ, మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు (బి. ఎ., బి. ఎస్సి., మరియు బి. కామ్.) లో ప్రవేశానికి దరఖాస్తులుకోరబడుచున్నవి. అన్ని ముఖ్యమైన కాంపిటేషన్లు గలవు.

నిర్ణీతమైన దరఖాస్తు ఫారములను, కళాశాల కార్యాలయములో రు. 2/- చెలించడం ద్వారానాని, లేదా రు. 2.50 మనియార్డర్ చేయడం ద్వారానాని కళాశాల ప్రిన్సిపాల్‌గారి నుంచి పొందవచ్చును. దరఖాస్తులకు 1969 జూలై 5వ తేదీలోగా ప్రిన్సిపాల్‌గారికి చేరునట్లు పంపవలెను.

(సం) ఎస్.బి.పి.బి.కె. సత్యనారాయణరావు,
ప్రెసిడెంట్ & కరెస్పాండెంట్.

coromandel
gromor
పచ్చని పైరు-పైడి పంట
గ్రోమోర్ 28-28-0
ఇందలి నత్రజని అంతా అమోనియా రూపంలో నుండుట చేత మొక్కలకు సులభంగా లభ్యమవుతుంది — భాస్వరాన్నము పూర్తిగా నీటిలో కరిగెడిది కాబట్టి, ఈ క్రొత్త అత్యధిక పోషక శక్తినిచ్చు రసాయనిక ఎరువు వరి పైరుకు ఉత్తమమైనది. వరిపైరు ఏపుగా పెరిగి, బాగా దుబ్బు చేసి అధిక దిగుబడి యిస్తుంది. అన్ని రకాల భూములో, వివిధ రకాల వరి పైరుకు వాడదగిన రసాయనిక ఎరువు—ఈ గ్రోమోర్ 28-28-0.
ఈ బోర్డును ప్రదర్శించు దుకాణ్యాలర్ల వద్ద లైసెంసు కావలసిన గ్రోమోర్ ఎరువులు దొరుకును.
coromandel gromor
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
120, సరోజినీ దేవి రోడ్, సికింద్రాబాద్-3, (ఆం.ప్ర.)
గ్రోమోర్ 28-28-0 అన్ని పైరులకు అనువైన అత్యుత్తమ రసాయనిక ఎరువు
వ్యాపార వివరములకు దయచేసి సంప్రతించండి:
ఇ. ఐ. డి. ప్యారీ లిమిటెడ్,
రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్-3 • డెర్హాన్

మురార్జీ, లేదా కామరాజ్ త్వరలో హైదరాబాద్ సందర్శన

సమస్యా పరిష్కారాన్వేషణలో ప్రజాసమితి నాయకులతో చర్చలకు అవకాశం

సంప్రతింపుల పురోగతికి రాష్ట్ర నాయకత్వంలో మార్పు అవసరమని కేంద్ర నాయకుల గుర్తింపు

పెరుగుతున్న అసంతృప్తి తొలగింపుకు తగు చర్య గైకొనాలని తెలంగాణా నాయకుల స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 22 —

తెలంగాణా సమస్యకు పరిష్కారమార్గం కనుగొనే నిమిత్తం తిరుగుబాటు నాయకులతో చర్చల కొనసాగింపుకు ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్, లేదా కామరాజ్ హైదరాబాద్ సందర్శించే అవకాశాలు కానవస్తున్నవి.

తిరిగి తెలంగాణా ప్రజలలో అసంతృప్తి పెరుగుతున్న దృష్ట్యా, వారిపై గణనీయమైన ప్రభావం కలుగజేసే గట్టి చర్య కేంద్రం గైకొన్నప్పుడే ఈ సమస్యపై చర్చలు కొనసాగించడం సాధ్యపడగలదని తెలంగాణా నాయకులు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు నేడు స్పష్టంచేసినట్టు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి పదవిలో మార్పువస్తే తప్ప ప్రస్తుతం జరుగుతున్న చర్చలలో పురోగతి సాధించడం సాధ్యపడదని కాంగ్రెసు అధిష్ఠానవర్గం అభిప్రాయపడుతున్నట్టు కానపస్తున్నది.

గత రెండు రోజులుగా తెలంగాణా నాయకులతో కేంద్ర నాయకులు జరిపిన చర్చల ఫలితంగా ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ లేదా శ్రీ కామరాజ్ హైదరాబాద్ వెంపాలని అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేటి సాయంత్రం వ్యతికరం వారితో సంప్రదిస్తూ తెలంగాణా సమస్యను గురించి ఈ రాత్రి ప్రధానితోను, రేపు ఉపప్రధానితోను చర్చలు జరపగలనని చెప్పారు.

శ్రీ నిజలింగప్ప రేపు బెంగుళూరు వెడుతున్నారు.

రాష్ట్ర పరిపాలన వ్యవహారాలను వెంటనే కేంద్రం చేపట్టాలని కాంగ్రెసు పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య చేసిన సూచన దృష్ట్యా రాజకీయంగా ఏదైనా ప్రధానమైన చర్య గైకొనడానికి ముందు ఒక సీనియర్ నాయకుడు హైదరాబాద్ పంపర్శించి తిరుగుబాటు వర్గంతో మరింత చర్చలు జరపడం అవసరమని శ్రీ నిజలింగప్ప అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

శ్రీ నిజలింగప్పతో శ్రీ సంజీవయ్య చర్చలు

శ్రీ నిజలింగప్పను శ్రీ సంజీవయ్య కలుసుకొన్నప్పుడు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకట సుబ్బయ్యకూడా హాజరైనారు.

రాష్ట్రపతి పాలన విధింపు: తెలంగాణా నాయకుల మధ్య ఏకీభావం

ప్రస్తుతం ఇక్కడ చర్చలు జరుపుతున్న నిల్లుడు తెలంగాణా నాయకులలో— డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి, శ్రీ కొండాలక్ష్మణ్, శ్రీ జె. చొక్కారావు— ప్రత్యేక తెలంగాణా సమస్య విషయంలో భేదాభిప్రాయాలు వున్నప్పటికీ, రాష్ట్రపతి పాలన విధించాలని మాత్రం అందరూ ఏకగ్రీవంగా కోరుతున్నారు. శ్రీ చొక్కారావు శ్రీ రామచంద్రారెడ్డిగారలు కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి వైఖరులగాలని కోరుతున్నారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డిగారలతో సంయుక్తంగా శ్రీ మురార్జీదేశాయ్ చర్చలు జరపడం ఇవాళ చర్చలలో విశేషం.

బ్రహ్మానందరెడ్డి, చెన్నారెడ్డి గార్లతో సంయుక్తంగా శ్రీ మురార్జి చర్చలు

ప్రస్తుతంవున్న ఉద్రిక్త వాతావరణం, ఆంధ్ర నాయకుల మధ్య ఒకరిపై మరొకరికిగల అనుమానాలను దృష్టిలో వుంచుకుంటే వీరిద్దరికి ఒక్కచోట సమావేశ పరచి, వారిలో శ్రీ దేశాయ్ చర్చలు జరపగలగడం స్వల్పమైన విషయం కాదని రాజకీయ వర్గాలవారు అనుకుంటున్నారు.

అంతేగాకుండా నిలుపు తెలంగాణా నాయకులను మరొక రోజు రాజధానిలో వుండవలసిందిగా కూడా శ్రీ మురార్జీ నాడిందని మరొక విశేషం. శ్రీ మురార్జీ తిరిగి రేపు వారితో చర్చలు జరుపుతారు

డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన

ఈ చర్చల అనంతరం డాక్టర్ చెన్నారెడ్డి పత్రికలవారితో మాటాడుతూ తెలంగాణాసమస్య, తెలంగాణా ప్రజల భావాలను కేంద్ర నాయకులు అర్థం చేసుకొన్న సూచనలు కానవస్తున్నవని అన్నారు.

మీరు ఇప్పటికీ ప్రత్యేక తెలంగాణా కావాలని పట్టుబడుతున్నారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా "ఇప్పుడు సమస్య దేనిని అంటిపెట్టుకొని వుండదేమోనని, గణనీయంగా ఏదో ఒకటి జరగకపోతే చర్చలను కొనసాగించడంవల్ల ప్రయోజనం లేదు" అని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తే రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడం తప్పనిసరి అని తాను అభిప్రాయపడుతున్నట్టు చెప్పాడు.

శ్రీ మురార్జీ దేశాయ్ పత్రికలవారితో మాటాడుతూ డాక్టర్ చెన్నారెడ్డికి తాను స్పష్టమైన వ్రతిపాదన చేయలేదని, అందుకే సమస్య పరిష్కరించవలసిందిగా కూడా సూచించలేదని అన్నారు. పరిస్థితిని మరింత పరిశీలించిన తర్వాతనే ఏదైనా సూచన చేయగలనని ఆయన చెప్పాడు.

శ్రీ నిజలింగప్పతో శ్రీ మురార్జీ దేశాయ్ భేటీ

డాక్టర్ చెన్నారెడ్డి, బ్రహ్మానందరెడ్డి గారలతో తాను జరిపిన చర్చలను గురించి ఆ తర్వాత శ్రీ నిజలింగప్పకు శ్రీ మురార్జీ దేశాయ్ వివరించాడు.

నేటి సాయంత్రం శ్రీ నిజలింగప్పను డాక్టర్ చెన్నారెడ్డి, బ్రహ్మానందరెడ్డి కూడా కలుసుకున్నారు.

రాష్ట్రపతి పాలన విధించాలని డాక్టర్ చెన్నారెడ్డి తిరిగి కోరాడు. పరిస్థితిని అంచనా వేయడానికి శ్రీ నిజలింగప్ప స్వయంగా హైదరాబాద్ వస్తే సంతోషించగలనని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పినట్టు తెలుస్తున్నది.

శ్రీ నిజలింగప్పను శ్రీ బ్రహ్మానందరెడ్డి కలుసుకోనడానికి ముందు శ్రీ చెన్నారెడ్డి, శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ చొక్కారావు, శ్రీ కొండా లక్ష్మణ్‌లు కాంగ్రెసు అధ్యక్షునితో చర్చలు జరిపారు.

శ్రీ మురార్జీ దేశాయ్‌తో శ్రీ చొక్కారావు శ్రీ రామచంద్రారెడ్డి కూడా చర్చలు జరిపారు.

ప్రధానితో శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చలు

ఇవాళ ఉదయం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చలు జరిపారు. సమస్య పరిష్కారానికి ఏదైనా ప్రధానమైన చర్యను గురించి పరిశీలించడానికి ముందు శాంతి పునర్జీవన జరగవలసిన అత్యవసర కలదని శ్రీమతి గాంధీ నొక్కిచెప్పారు.

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలసిందిగా శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఇంత వరకు ఏ సీనియర్ నాయకుడు కోరలేదని ఆయన వన్నిహిత వర్గాలవారు చెబుతున్నారు.

రాష్ట్ర పరిస్థితులను కాపాడడానికి తన రాజీనామా తోడ్పడితే అందుకు వెనుదీసుబోనని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈవరకే ప్రకటించాడు.

సమైక్య ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఈ సమస్యకు పరిష్కారమార్గం కనుగొనడానికి తెలంగాణా తిరుగుబాటు నాయకులు అంగీకరించిన పక్షంలో రాష్ట్ర నాయకత్వంలో మార్పు ఆచరణయోగ్యమైనదిగా కేంద్ర నాయకులు పరిగణించవచ్చు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ నేటి సాయంత్రం శ్రీ నిజలింగప్పను కలుసుకొని ఒకటి, రెండు రోజులలో ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టినప్పుడు మాత్రమే ఈ సమస్యా పరిష్కారానికి చర్చలు జరపడానికి తగు వాతావరణం ఏర్పడగలదని స్పష్టం చేశారు.

డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ కొండాలక్ష్మణ్‌లు శ్రీ నిజలింగప్పను కలుసుకోనడానికి ముందు ఆయనను కలుసుకున్న శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ చొక్కారావులు కూడా రాష్ట్రపతి పాలన విధించాలని కోరారు.

కేంద్ర నాయకులు ఎవరితోనైనా తాను, శ్రీ కొండాలక్ష్మణ్ చర్చలు జరుపగలమని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పాడు.

ఈ కార్యక్రమాన్ని శ్రీ నిజలింగప్ప స్వయంగా స్పష్టీకరించకపోతే, శ్రీ మురార్జీ దేశాయ్ హైదరాబాద్ వెళ్ళవలసిందిగా కోరవచ్చునని అనుకుంటున్నారు.

శ్రీ మురార్జీ దేశాయ్ రేపు ఉదయం నల్గురు తెలంగాణా నాయకులను సమావేశ పరచి వారితో చర్చలు జరపవచ్చు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి రేపు హైదరాబాద్ తిరిగివచ్చే లోపుగా ఆ సమావేశానికి హాజరుకావడం లేదా శ్రీ మురార్జీ దేశాయ్ పిలిచిన కలుసుకొనడం జరుగుతుందని అనుకుంటున్నారు.

తెలంగాణా నాయకులు నేడు శ్రీ కామరాజ్, శ్రీ డి. సంజీవయ్య, శ్రీ జగ్‌జీవన్ రామ్ ప్రభృతులను కూడా కలుసుకున్నారు.

బెంగుళూరులో తిరిగి చర్చలు కొనసాగే అవకాశం

తెలంగాణా నాయకులతో చర్చలు దీర్ఘకాలం జరిగేటట్టు కానవచ్చినది.

వచ్చే నెలలో ఎ. ఐ. సి. సి. సమావేశానికి కేంద్ర నాయకులు బెంగుళూరులో సమావేశమైనప్పుడు తిరిగి ఈ చర్చలు కొనసాగవలసి అనుకుంటున్నారు.

శ్రీ సంజీవరెడ్డి లేక్ వ్యూ అతిథి గృహంవద్ద కానపడుచుండి అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి, కొద్దిమంది కాంగ్రెసు నాయకులు మంత్రులు కలుసుకున్నారు.

శ్రీ సంజీవరెడ్డి తమ స్వంత జిల్లా అయిన అనంతపురం కూడా వెళతారు.

తెలంగాణా జిల్లాలలో పెద్ద ఎత్తున సత్యాగ్రహం

(1 వ పేజీ తరువాయి)

గ్రహులను విచారించడంతోనే గడపాల్సి వచ్చింది.

ఒక్కమాటలో చెప్పాలంటే ఎంతో గంభీరంగా ఉండే కోర్టు వాతావరణం పోయి, దానికిబదులు కోర్టు హాల్సు నిండా కేకలు, కోర్టునిండా సత్యాగ్రహులు. వచ్చేవాళ్ళు వస్తుంటే, పోయే వాళ్ళు పోతుంటే, కోర్టు ఉద్యోగస్తులు, పేషీస్కోర్టులు, కడుతుదులై నిలబడి పోవలసి వచ్చింది.

"వెంటనే ఎదివిమిషాలలో మా కేసులు చెప్పేసి పంపించెయ్యాలి. లేకపోతే ఉపసంహరణ" అని కొందరు సత్యాగ్రహులు పేషీస్కోర్టులతో విరోహమాడుతూ అనడం, నగర న్యాయస్థాన చరిత్రలో ఇంతవరకు చూడలేదని కొందరు ఉద్యోగస్తులు అన్నారు.

ఆదిలాబాద్‌జిల్లా మందిర్యాలలో సత్యాగ్రహం చేస్తున్న 14 మందిలో ముగ్గురు కౌన్సిలర్ తంగపేడలోబాటు మరి కొందరు విద్యార్థులు కూడా అరెస్టు అయ్యారు.

ఎవరికి శిక్షలు పడాయో, ఎవరు సత్యాగ్రహులో, ఎవరికి శిక్షలు పడాలో, ఎవరూ చెప్పలేని పరిస్థితి ఏర్పడింది.

తీర్థయాత్ర పాగిపోతున్నట్టు సత్యాగ్రహులు కోర్టువరండాలనుండి పాగిపోయారు.

కోర్టులో నాలుగు వరండాలు కలిసే కూడలిలో కొందరు సత్యాగ్రహులు గంటలకొద్దీ ఉపన్యాసాలు చెయ్యడం, "ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి". "తెలంగాణా సాధనే మా నినాదం జయం" కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్పకు వ్యతిరేక నినాదాలు గీతాలు, చిందులు, చిరకల కిలకిలతీరులు ప్రదక్షిణలు, తన్నులు...అంతా ఏకో వెర్రి ఆవేశం కట్టలు తెంచుకొని ప్రవహిస్తున్నట్టుంది.

ఆపే వారెవరూలేరు. ఆపగలిగిన వారెవ్వరూ కనిపించలేదు.

"తెలంగాణా సాధించి తీరుతాం"

ఇక నగరంలో, అబిడ్స్ జంక్షన్‌లో సత్యాగ్రహులు నెహ్రూ కాంస్య విగ్రహం దగ్గర చేరడం, "తెలంగాణా సాధించి తీరుతాం," అంటూ నినాదాలు చెయ్యడం, ఒకటి తరువాత ఒకటిగా లారీలు రావడం, వారిని కోర్టులకు తీసుకుపోవడం...

అలాగే సుల్తాన్ బజారులో, కోఠీలో, అమీర్‌పేటలో, కాచిగూడాలో, రహత్ మహల్ దగ్గర, బేగం బజార్‌లో, పటాగుడిలో, చార్మినార్లో, సికింద్రాబాద్‌లో ఏడు ప్రదేశాలలో సత్యాగ్రహం ముమ్మరంగా పాగిపోయింది.

ప్రజాసమితి నాయకుడు శ్రీ శ్రీధరరెడ్డి అనేక ప్రాంతాలకువెళ్ళి సత్యాగ్రహులతో కలసిపోయి నినాదాలు చేశారు.

నగరంలో షాపులన్నీ మూసివే ఉన్నాయి.

తెలంగాణా ఎన్.జి.ఓ.ల సమ్మె కొనసాగిస్తూ ఉండడంతో కరెక్టరేట్‌కూడ, తదితర జిల్లా కార్యాలయాలలోను ఎవిఏమీ జరగలేదు.

తెలంగాణా ప్రజాసమితి నాయకులు శ్రీ నరసింగారావు, శ్రీ అచ్యుతరెడ్డి, శ్రీమతి సుశీలా నరోత్తమరెడ్డి మొదలగు అనేక మంది సత్యాగ్రహ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఈనాటి ఉద్యమంలోని విశేషమేమి టంటే ఎక్కడికక్కడ దాన్యతతో జరిగిన నాయకత్వం అన్ని జిల్లాలలోను విశిష్టమైన పటిమను, దాక్షిణ్యాన్ని ప్రదర్శించింది.

ఆర్. టి. సి. బస్సుల నిలిపివేత

నగరంలో జరిగిన సత్యాగ్రహం సందర్భంగా ఉదయం పదిన్నర నుంచి నాలుగు గంటలవేపు ఆర్. టి. సి. వారు బస్సులను నిలిపివేశారు.

తెలంగాణా జిల్లాలలో కూడా సత్యాగ్రహం ముమ్మరంగా జరగడం దృష్ట్యా ఆర్. టి. సి. బస్సులు సరిగా నడవలేదు.

భువనగిరిలో 300 మంది అరెస్టు

భువనగిరి నుంచి అందిన వార్తలను బట్టి అక్కడ ప్రదర్శనకార్యాలయాల ముందు పికెటింగ్ చేసినందుకు 300మందిని అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది.

ఈ ప్రదర్శకులకు మాజీ మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పి. వెంకటనరసయ్య శ్రీ కట్టయ్య నాయకత్వం వహించారు.

నిన్న భువనగిరి రైల్వే స్టేషన్ వద్ద పికెటింగ్ చేస్తున్న 41 మందిని అరెస్టు చేసి ఆరు రోజులు జైలు శిక్ష విధించారు.

ఈ ప్రదర్శకులకు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ అయ్యర్ నాయకత్వం వహించారు.

భువనగిరిలో గత రెండ్రోజుల నుంచి ప్రతిరోజు పికెటింగ్ జరుగుతూనే వున్నది. నిన్న మాత్రం 40 మందిని అరెస్టు చేశారు.

వివిధ జిల్లాలలో ప్రజా సమితుల నుంచి అందిన సమాచారాన్ని బట్టి వివిధ జిల్లాలలో అనేక మంది సత్యాగ్రహం చేసి అరెస్టు అయినట్టు తెలుస్తున్నది.

వివిధ జిల్లాలలో సత్యాగ్రహం

వరంగల్లు పట్టణంలో సహా వరంగల్లు జిల్లాలో 62 కేంద్రాలలో 23 వందల మంది అరెస్టు అయ్యారు మహబూబ్‌నగర్— మేర్కొంటే నేడు విజ్ఞప్తి చేశారు.

శ్రీ సంజీవరెడ్డి హైదరాబాద్ రాక

హైదరాబాద్ జూన్ 23 — లోకసభ స్పీకర్ శ్రీ ఎస్. సంజీవరెడ్డి ఢిల్లీనుంచి విమానంలో నేరుగా వచ్చారు. ఆయన రెండురోజులపాటు రాజధానిలో వుంటారు.

తెలంగాణా సమస్యపై ఎట్టి చర్చలకి దిగడానికి సంజీవరెడ్డి నిరాకరించారు. అయితే ప్రాణం, ఆస్తినష్టాలకు కారణమవుతున్న రాష్ట్రంలో పెల్లుబుకుతున్న సంక్షుభిత వర్గ ఆందోళనను వ్యక్తపరిచారు.

త్వరలో జరుగనున్న రాష్ట్రపతి ఎన్నికలపై వ్యాఖ్యానించడానికికూడా ఆయన నిరాకరించారు.

ఈ విషయంపై పేరిన ప్రశ్నలను ప్రశ్నిస్తే పుచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి లేక్ వ్యూ అతిథి గృహంవద్ద కానపడుచుండి అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి, కొద్దిమంది కాంగ్రెసు నాయకులు మంత్రులు కలుసుకున్నారు.

శ్రీ సంజీవరెడ్డి తమ స్వంత జిల్లా అయిన అనంతపురం కూడా వెళతారు.

తెలంగాణా ప్రత్యేక పటం

అబిడ్స్ సెంటర్‌లో నెహ్రూ విగ్రహం వద్ద ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21— నీల్కా వద్దనుపై ముందిరిని తెలంగాణాలోని మొత్తం జిల్లాల పటాన్ని అబిడ్స్ కేంద్రంలో నెహ్రూ విగ్రహం కుడిచేతికి కట్టారు. నేటి ఉదయం నుంచి ఆవరణం గలిగో రెపరెపలాడుతూ అనేక మందిని ఆకర్షిస్తోంది. తెలంగాణా ఉద్యమాన్ని బలపరిచే వినాదాలు గల అట్టలను ఆ విగ్రహానికి హారం లాగా వేశారు.

తెలంగాణా సత్యాగ్రహుల పద్ధతులు

ఇద్దరు కాంగ్రెసు లెజిస్లేటర్ల విమర్శ

హైదరాబాద్, జూన్ 23— ప్రత్యేక తెలంగాణా సత్యాగ్రహులు పాల్పడుతున్న పద్ధతులు అన్యాయమైనవి, అమానవమైనవి అని తమ్మనేని విరాట్ కరమైనవని కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ యుతుల ప్రభాకర్ రావు అన్నారు.

అవినీతి కరమైన వివాదాలను అవలంబించడంలో ప్రత్యేక తెలంగాణాను సాధించడం సాధ్యం కాదని ఉద్యమ కారులు గుర్తించాలని వారు అన్నారు.

1900; మెదక్.2500; నల్గొండ 1800, హైదరాబాద్ జిలా. 1500. ఖమ్మం 600 మంది సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

ప్రస్తుతం జైలులో మార్చిన ఎర్రగడ్డలోని షియ అనుచరులో నిర్బంధించిన తెలంగాణా సత్యాగ్రహులు నేడు వ్యాయవాది ప్రజాసమితి నాయకుడు అయిన శ్రీ జి. నారాయణరావు అధ్యక్షతన సదస్సు జరిపారు.

ఆదిలాబాద్‌లో సుమారు నాలుగు వందల మంది, నిజామాబాద్‌లో సుమారు 8 వందల మంది సత్యాగ్రహులు అరెస్టు అయినట్టు ఇక్కడికు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

హైదరాబాద్ నగరంలో గత కొద్ది రోజులుగా చోరీసులు జరుపుతున్న దుర్మార్గులను అరికట్టడానికి మరిన్ని పోలీసు మండల్ కాంగ్రెసు కమిటీ తీర్మానించింది. రాష్ట్రపతి పాలన వెంటనే ప్రవేశపెట్టాలని కోరింది.

వందలాదిమంది సత్యాగ్రహులను అరెస్టు చేయడంలోనే కాకుండా; వారినందరినీ నగరంలోని కోర్టులకు తీసుకెళ్ళడంకూడా పోలీసులకు పెద్దసమస్యగా తయారైంది.

ఓపేజాలలు ఉన్నప్పటికి. అంతనగరాలలో అనేక ప్రాంతాలనుంచి దురేగింపులు బయలు దేరాయి. ఆ ఊరేగింపులన్నీ సత్యాగ్రహం జరపడానికి నిర్ణయించిన కేంద్రానికి చేరుకోవడంతో గొప్ప ప్రజా సందర్శనగా తయారైంది.

హైదరాబాద్‌లో కొందరు మహిళా సత్యాగ్రహులు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అత్మా జయరామ్ కారును నేడువిలవేసి 'జై తెలంగాణా' నినాదాలు చేశారు.

తెలంగాణా ప్రజాసమితి నగరశాఖ సమాచారం ప్రకారం చార్‌మినార్ వంతెన వద్ద 1005 మంది సత్యాగ్రహులను అరెస్టు చేశారు.

చింతలబస్తీ ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతాలలో చెయ్యిమందిని నిర్బంధంలోకి తీసుకొన్నారు.

అప్‌టెస్టాన్ ఫ్యాక్టరీ గేట్లవద్ద ఎనిమిది వేలమంది కార్మికులు సత్యాగ్రహం జరిపారు.

విజయవంతమైనందుకు ప్రజాసమితి నాయకుల హర్షం

ప్రజా జీవితానికి అనులకు, ముఖ్యంగా రైల్వేల అమలుకు పూర్తి భద్రత నివ్వాలని తెలంగాణా ప్రజలకు డాక్టర్ జి. ఎస్. మేర్కొంటే నేడు విజ్ఞప్తి చేశారు.

ప్రెసిడెంట్ పాలన తర్వాతే ఎట్టి చర్చలైనా సాధ్యమని డాక్టర్ చెన్నారెడ్డి స్పష్టీకరణ

(1 వ పేజీ తరువాయి)

ఆ కమిటీని వర్కింగ్ కమిటి గుర్తించడానికి ముందు కొన్ని లాంఛనాలు జరిగవలసి వున్నదని ఆయన అన్నారు. తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఇప్పటికంటే ఏర్పడినదని ఆయన అన్నారు. అందువల్ల ఈ విషయంలో ఇప్పుడేదో చేయాలో వర్కింగ్ కమిటీ భావించడంలేదని ఆయన చెప్పారు.

తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీని ఆ తర్వాత గుర్తించగలరా అని ప్రశ్నించగా ప్రత్యేక రాష్ట్రం లేనప్పుడు ఆ పి. సి. సి. ని గుర్తించే సమస్య లేదని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ సలహా సంఘం వంటిదైనప్పటికీ, దాని పదుకుడి దాటికి కలదని ఆయన అన్నారు, తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ వ్యవహారాలను అది పరిశీలించవలసి వుంటుందని ఆయన చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటును అంగీకరిస్తే రాష్ట్రంలో తదితర వెనుకబడిన ప్రాంతాలుకూడా అట్టి కోర్కెలు కోరవా? అని ప్రశ్నించగా ఆంధ్రప్రదేశ్ 1956 లో ఒక ఒప్పందం తర్వాత ఏర్పడినది కాబట్టి తెలంగాణా సమస్య భిన్నమైనదని శ్రీ నిజలింగప్ప సమాధానం చెప్పారు.

ఉద్యోగుల కోర్కెలను పరిశీలించడంలో చాలా జాప్యం జరిగినదని తాను భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

నాయకత్వంలో మార్పు

నాయకత్వంలో మార్పు రావాలని తెలంగాణా నాయకులు కోరిన పక్షంలో ఏమి చేస్తారు అని ప్రశ్నించగా, ప్రత్యామ్నాయ నాయకుని కనుగొనడం కష్టమైనందువల్ల వారు రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని పట్టుబడుతున్నట్టు కానవస్తున్నదని ఆయన అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షునికి విమానాశ్రయంలో ఎడబాటు మంత్రులు స్వాగతం చెప్పారు. ఆయనతో చర్చలు జరిపిన వారిలో శ్రీ వి. బి. రాజు, శ్రీ వి. వి. గురుమూర్తి ప్రభృతులు వున్నారు.

తొలి వార్తలు

నేటి ఉదయం సమావేశంలో శ్రీ మురార్జీ చేసిన కొన్ని సూచనలను తెలంగాణా సమస్యా పరిష్కారం నిమిత్తం తన ప్రయత్నాలను కొనసాగించడానికి ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ 25 వ తేదీన హైదరాబాద్ వెడతారు.

తెలంగాణా నాయకులకు, శ్రీ మురార్జీకి మధ్య రెండు గంటలపాటు జరిగిన చర్చలు "ఫలితభరితం"తో ముగిసి వి.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప కూడా నేటి ఉదయం సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశం ముగిసిన తరువాత శ్రీ నిజలింగప్ప పత్రికల వారితో మాట్లాడుతూ అవసరమైన పక్షంలో శ్రీ మురార్జీదేశాయ్ హైదరాబాద్ వెళ్ళగలరని చెప్పారు.

అయితే తాము హైదరాబాద్ సందర్శించే విషయం తెలంగాణా నాయకుల వైఖరిపై ఆధారపడి వున్నట్టు శ్రీ మురార్జీ దేశాయ్ తెలియజేశారు.

తెలంగాణా నాయకులు నేటి మధ్యాహ్నం తిరిగి శ్రీ మురార్జీ దేశాయ్‌ను కలుసుకుంటారు.

తరువాత కార్యక్రమం గురించి శ్రీ మురార్జీ దేశాయ్ బెంగుళూరులో వున్న శ్రీ నిజలింగప్పతో మాట్లాడగలరని తెలుస్తున్నది.

డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన

రెండు గంటలపాటు జరిగిన ఈ సమావేశం ముగిసిన పిదప, ప్రత్యేక తెలంగాణా నాయకుడు డాక్టర్ చెన్నారెడ్డి పత్రికల వారితో మాట్లాడుతూ, మా వైఖరిలో ఎట్టి మార్పు లేదు. మా అభిప్రాయాలను పత్రికలు అవగాహన చేసుకోవడం జరిగింది. తగిన చర్య గైకొనేసమయం అనన్న సమయమిది" అని అన్నారు.

యు. ఎస్. ఐ. విలేకరి ఈ విధంగా వ్రాస్తున్నారు:

చర్చలలో ప్రతిష్టంభన

ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్‌కి, ప్రత్యేక తెలంగాణా కోరుతున్న నాయకులకు మధ్య జరిగి చర్చలు నేటి ఉదయం సుమారు రెండు గంటలపాటు జరిగాయి. అయితే చర్చలలో ఎట్టి పురోగతి కానరాలేదు. ప్రతిష్టంభనతోనే చర్చలు ముగిసాయి.

చర్చలు జరుగుతుండగా మధ్యలో వచ్చిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, హైదరాబాద్‌లో పరిస్థితి స్వయంగా తెలుసుకోవడానికి, ఇక్కడి ప్రారంభించిన చర్చలనుతిరిగి కొనసాగించడానికి శ్రీ మురార్జీ దేశాయ్ హైదరాబాద్ సందర్శించవచ్చునని సూచించారు.

శ్రీ మురార్జీ హైదరాబాద్ సందర్శనకు ముందుగానే ఆందోళన విరమించడం జరగాలని కూడా ఆయన సూచించారు.

తెలంగాణా నాయకుల షరతు

ముందుగా ప్రెసిడెంట్ పాలన విధిస్తేనే తప్ప, మురార్జీ దేశాయ్‌తో ప్రయోజనకరమైన చర్చలు జరిపడానికి తగిన వాతావరణం ఏర్పడబోదని తెలంగాణా నాయకులు స్పష్టం చేసినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రపతిపాలన వెంటనే జరగడం చేయనిపక్షంలో, తాము ఆందోళన విరమించబోమని కూడా వారు ప్రకటించారు.

జపాన్, ఇండోనేషియాలలో పర్యటించి ఆదివారం ఇక్కడికి వచ్చిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఇయబదేరి వెళ్ళి నందువల్ల ఆమె తిరిగి వచ్చేంతవరకుగాని, లేదా బెంగుళూరు కాంగ్రెసు మహాసభలు ఇక్కడి వరకుగాని రాష్ట్ర పాలనను కేంద్రం నేరుగా రించే విషయమై ప్రభుత్వం ఎట్టి నిర్ణయం గైకొనకపోవచ్చు.

నేటి చర్చలలో డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ, శ్రీ చొక్కారావు, శ్రీ ఎస్. రామచంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

శ్రీ నిజలింగప్ప వివరణ

సమావేశం ముగిసినపిదప శ్రీ నిజలింగప్ప పత్రికలవారితో మాట్లాడుతూ, "చర్చలు కొనసాగుతున్నవి"అని అన్నారు.

శ్రీ మురార్జీ దేశాయ్ హైదరాబాద్‌ను ఎప్పుడు సందర్శించవచ్చునా? అని ప్రశ్నించగా ఆ విషయమై ఇంతవరకు ఎట్టి నిర్ణయం గైకొనలేదు. తెలంగాణా నాయకులిచ్చే సహకారంపై ఆధారపడివున్నది శ్రీ మురార్జీ దేశాయ్ హైదరాబాద్ వెళ్ళవలసి వస్తే, బుధవారంనాడు వెడతారు" అని శ్రీ నిజలింగప్పచెప్పారు.

శ్రీ మురార్జీ అభిప్రాయం

చర్చల ఫలితాల విషయమై ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, తెలంగాణా సమస్య పరిష్కారానికి తగుమార్గాలను అన్వేషించడానికి బుధవారంనాడు హైదరాబాద్ వెళ్ళడానికి తాను సంసిద్ధంగా వున్నట్టు శ్రీ మురార్జీ తెలిపారు.

డాక్టర్ చెన్నారెడ్డి విస్పష్టప్రకటన

డాక్టర్ చెన్నారెడ్డి తరువాత ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రెసిడెంట్ పాలన విధించడానికి కేంద్ర నాయకులు అంగీకరించినప్పుడు మాత్రమే ఆందోళన విరమించవలసిందిగా తాను విజ్ఞప్తి చేయగలనని స్పష్టం చేశారు.

కేంద్రనాయకులు హైదరాబాద్ వచ్చి స్వయంగా పరిస్థితిని పరిశీలించలేదని ఇప్పటివరకు ఫిర్యాదుచేసిన తెలంగాణా నాయకులు శ్రీ మురార్జీ హైదరాబాద్ సందర్శకులుండకు వైముఖ్యాన్ని కనబరుస్తున్నారని డాక్టర్ చెన్నారెడ్డిని ప్రశ్నించగా అది ఎప్పుడో సంగతి. రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసినప్పుడు మాత్రమే చర్చలకు అనువైన వాతావరణం ఏర్పడగలదని గత ఆరు నెలలు అనుభవం ఉజువు చేసింది. హోంమంత్రి చవాన్ ఇప్పటికే హైదరాబాద్ వచ్చి, పరిస్థితిని పరిశీలించి వెళ్ళారు. అంతేకాకుండా తగిన సమాచారం తెలుసుకోవడానికి కేంద్ర ప్రభుత్వానికి అనేక ఏజన్సీ లున్నవి." అని అయన చెప్పారు.

"మా వైఖరిలో ఎట్టిమార్పులేదు. నేటి చర్చలలో కొత్త అంశాలేమి ప్రసావనకు రాలేదు. వెంటనే ప

శ్రీ ఎ. ఎల్. ఎన్. సోమయాజులు

బందరులో వర్ధంతి

("ఆంధ్రజ్యోతి" వలికరి)

బందరు, జూన్ 23— స్థానికి లక్ష్మీనరసింహ సోమయాజి వైశ్య సమాజం ఆధ్వర్యాన శ్రీ అత్యూరి లక్ష్మీనరసింహ సోమయాజులు వారి కోత్సవం శాసన మండలి సభ్యులు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు అధ్యక్షతన మొన్న జరిగినది. శ్రీ మోపర్రు గోపాలకృష్ణమూర్తి పద్యపఠనం చేశారు.

శ్రీ అత్యూరి లక్ష్మీనరసింహ సోమయాజులు ప్రతిభను ప్రశంసిస్తూ, శ్రీ గుడివాడ వెంకటరత్నయ్య శెట్టి, శ్రీ ఎ.ఎస్ శెట్టి వర్ణనలు ప్రసంగించారు.

శ్రీ తటవర్తి పోతరాజు సీతారామరావు శ్రీమతి రామసత్యమ్మ తైలవజ్ఝల చిత్రాలను సమాజం కార్యాలయంలో సభాధ్యక్షులు ఆవిష్కరించారు.

ఏకపాన పంచరత్నాలు (బాలలకు) బోటీలలో మోటమర్రి ముకీకృష్ణ ఉదయ పరుసు ప్రథమ, మోటమర్రి శేషవత్స మూర్తనారాయణమూర్తికి ద్వితీయ బహుమతి. (బాలికలలో) మోటమర్రి నాగరమాదేవికి ప్రథమ, పాలకుర్తి లలితకు ద్వితీయ బహుమతులు లభించాయి.

శ్రీ పాలకుర్తి గోపాలకృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

రోటరీ క్లబ్బు సమావేశం

బందరు, జూన్ 23— స్థానిక రోటరీ క్లబ్బు సభ్యుల సమావేశం పురమందిరంలో క్లబ్బు ప్రెసిడెంట్ డాక్టర్ తుర్లపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతన మొన్న జరిగినది.

బందరు పట్టణ అభివృద్ధి గురించి ఏర్పాటుచేసిన గోష్ఠిలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శ్రీ భావకులు సుబ్బారావు ప్రసంగిస్తూ, ఆహారాలకు కట్టిన విరోధించవలసిన కోరారు.

ముడినిపల్ హెల్త్ ఆఫీసరు డాక్టర్ ఎస్. ఏ. ఎస్. కె రాజు ప్రసంగిస్తూ, పట్టణ పారిశుద్ధ్యం అమలుకు ప్రతి పౌరుడు సహకరించవలసినదని కోరారు.

పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు ధన్యవాదములు ముందుకు వచ్చి పనిక్రమములను ప్రారంభించవలసినదని కోరారు.

ముడినిపల్ కౌన్సిలరు శ్రీ దంపూరి శ్రీ లక్ష్మీనరసయ్య నాయుడు ప్రసంగిస్తూ, కౌన్సిలర్లలో గ్రూపులు పుట్టుకతోనే అందరు అభివృద్ధిపొందలేని గిట్టిగా చెప్పాడు. శ్రీ తటవర్తి రాజా, శ్రీ అడపా రాజారావు నాయుడు అహ్వానితులకు విందు చేశారు.

లయన్స్ క్లబ్బు సమావేశం

బందరు, జూన్ 23— స్థానిక లయన్స్ క్లబ్బు సభ్యుల సమావేశం లయన్స్ క్లబ్ గోల్డన్ జూబ్లీ హాలులో క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ మలాది మారిశెట్టి అధ్యక్షతన మొన్న జరిగింది.

లయన్స్ బోన్ ఛైర్మన్‌గా శ్రీ మల్లాది మారిశెట్టి ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ వాలిపర్తి సుబ్బారావు ఎన్నికైనట్లు ప్రకటించారు.

ఆంధ్ర జాతీయ కళాశాలలో మెడికల్ వీజీగా గడించిన మెయ్యి రూపాయలను డాక్టరీ దాలిపర్తి సుబ్బారావు ఆ కళాశాలకు బహుమతిగా ఇవ్వవేరారు

మిల్లర్సు అసోసియేషను అధ్యక్షులు శ్రీ జి వి. సుబ్బయ్య శెట్టి మిల్లరు ఎదుర్కొంటున్న వివిధ విషయ సమస్యలను వివరించారు. మిలుపు పట్ల వినిధనలను సడలిస్తే ప్రజలకు మరింత తోడ్పాటు ఉండగలదన్నారు.

కార్యదర్శి శ్రీ కూనాళ్ళ రామచంద్రరావు వందన సమర్పణం చేశారు.

విజయవాడ హైస్కూల్స్‌లో కొత్త ప్రధానోపాధ్యాయులు

విజయవాడ జూన్ 23— కృష్ణాజిల్లా ఎ. ఏ ఎస్. ఆర్. ఎం. హైస్కూలులో శ్రీ దేశా రావనాయుడిగారు హెడ్మాష్టరుగా నియమితులయ్యారు.

సత్యనారాయణపురం ఎ.కె.టి.పి.ఎం. హైస్కూలులో శ్రీ వి.వి.ఎస్. అవధాని, ఉర్దూ మునిసిపల్ హైస్కూలులో శ్రీ వి. దర్శారావు హెడ్మాష్టర్లుగా నియమింపబడ్డారు. ఈ సమర్థులు ఈ నెల 20 వ తారీకు నుంచి ప్రధానోపాధ్యాయ పదవులు స్వీకరించారు.

భీమవరం కళాకారుల ఔదార్యం

భీమవరం జూన్ 23— ఇటీవలి తుపాను, వరదలకు నష్టపడినవారికి సహాయం నిమిత్తం స్థానికకళా కళామందిరిలోను 14వ తేదీ రాత్రి మునిసిపల్ కౌన్సిలర్ వైస్‌చైర్మన్ శ్రీ పి. చంద్రశేఖరరావు అధ్యక్షతన ప్రదర్శనలను ఏర్పాటుచేసి వచ్చిన ఆదాయంలో రెండు వందల రూపాయలను సహాయ నిధికి జమకట్టారు.

ఈ సందర్భంగా కాలేజీ లెక్చరరు శ్రీ రంగనాథరావు శ్రీ శ్రీపాద ఎల్లారి వివృతులు తుపాను బీభత్సాన్ని వివరించారు. శ్రీ ఏ అబ్బులు అధివందనలతో కార్యక్రమం ముగిసినది.

పోదిలి, జూన్ 23— నెల్లూరు జిల్లా పోదిలిలో ఇటీవల నాలుగు రోజులపాటు కుటుంబ నియంత్రణ ప్రచార శిక్షణ కేంద్రాన్ని నిర్వహించారు.

పోదిలి కైస్తవ ఆరోగ్య కేంద్ర డైరెక్టరు ఎల్మర్ సాంఘిక సేవాధికారి కుమారి ఓ. ఇ జాన్సన్ శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవంచేసి శిక్షణ కార్యక్రమ ప్రాధాన్యతను తెలియచేశారు.

నూజివీడులో వరుసగా నాలుగు అగ్నిప్రమాదాలు

సోమయాజులపల్లిలో 63 ఇండ్లు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నూజివీడు, జూన్ 23— పట్టణముఖ్య భాగాలలో గత వారం రోజులనుంచి ఆకు మహానష్టదమైనవరిస్థితులలో వరుసగానాలుగు పూరిండ్లు అగ్ని ప్రమాదాలు లోనయాయి

మూడు ప్రమాదాలు ఒకేచోటనే వరుసగా మూడుసార్లు ఎవరు నివసించని గృహాలలో జరిగినట్లు తెలుస్తున్నది.

20 వ తేదీ రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో జాపీపేట్టి నివాసగృహం తగులబడి దాని సమీపం సంభవించినది

నూజివీడు పట్టణ ప్రజలు చాలా భయాందోళనలకు లోనవుతున్నారు.

ఈ అగ్నిప్రమాదాలకు అదుపుకోకి లేవడానికి నూజివీడు పట్టణ అగ్నిమాపక దళం వారు చాల కృషి సల్పారు.

ఈ ప్రమాదాలలో నష్టం సుమారు మొత్తం అయిదు వేల రూపాయల పైచిలుకు వుండవచ్చునని అంచనా వేస్తున్నారు.

సోమయాజుల పల్లిలో

(ప్రొద్దుటూరు, జూన్ 23— కడప జిల్లా ప్రొద్దుటూరు సమీపానికెంపిన సోమయాజుల పల్లిలో ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి 63 ఇండ్లు ఎండిపోయి అయిపోయాయి.

వెనుకటిరోజు కులాలకు చెందిన 65 కుటుంబాల పేదవారు కలవ నివసిస్తున్నారు.

సుమారు రు. 55 500 ల విలువగల ఆస్తినష్టం సంభవించింది సుమారు అరువందల విలువగల మూడు గేదెలు, రు. 29.000 ల విలువచేసే ధాన్యం, రు 25 300ల ఇళ్ల ఇంకా సామాగ్రి ధ్వంసమయాయి

జమ్మలమడుగు డిప్యూటి కలెక్టరు శ్రీ వి. వి. సత్యనారాయణ, ప్రొద్దుటూరు తహసీల్దారు శ్రీ ఎలపతి అగ్నిదాడితులను పరామర్శించారు.

నూజివీడు ఆర్.టి.సి. డిపోవద్ద నిరాహారదీక్ష

అభ్యర్థనల సాధనకై యువజన నిర్వాహక సంఘం అధ్వర్యాన ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నూజివీడు, జూన్ 23— ఆర్. టి. సి. డిపో మేనేజర్ కార్యాలయాన్ని తిరిగి ప్రారంభించాలని, నిలిపివేసిన హైదరాబాద్, ద్వారకాతిరుమల, భద్రాచలం సర్వీసులను పునరుద్ధరించాలని, తెనాలి, జగ్గయ్యపేట, వరంగల్, హైదరాబాద్‌కు ఆకిపనిలి ద్వారా కొత్త సర్వీసులను ప్రారంభించాలని, కొత్త బస్సులను కేటాయించాలని కొడుతూ పట్టణ యువజన నిర్వాహక సంఘం ఆధ్వర్యాన స్థానిక ఆర్.టి.సి. డిపో వద్ద నిన్నటి నుంచి రిలే నిరాహారదీక్ష ప్రారంభమైంది. ఈ అభ్యర్థనలను కొడుతూ నిన్న ఉదయం పెద్ద ఎత్తున కూడా జరిపారు.

ఈ సందర్భంలో శ్రీ రాజా వెల్లాకి వెంకట రామారావు సమ్మెదారుల శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. "జయభేరి" అనే వారపత్రిక సంపాదకులు శ్రీ ఎ ఎస్. ఆర్. కృష్ణ ప్రసంగించారు.

నేటి నిరాహార దీక్షలో శ్రీయుతులు ప్రసాదం. నరసింగరావు. తుమ్మల పార్థసారథి. ఆర్. నాగేశ్వరరావు, కట్టూరి శ్రీరాములు. హనుమాన్‌జీ ప్రభృతులు పాల్గొన్నారు.

కార్మికులు సాహచర్యంచెందేవరకు నిరశన దీక్ష కొనసాగుతుందని కార్యాచరణ సంఘం స్పష్టం చేసింది.

వరంగలు, జూన్ 23— వరంగలు జిల్లాలో పెక్కుచోట్ల ప్రభుత్వ కార్యాలయాల ఎదుట పికెటింగ్ జరిపినందుకు పిసీ ధర్నాలను ఉల్లంఘించినందుకు నిన్న జిల్లాలో 245 మందిని అరెస్టు చేసినట్టు నే దిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది

అరెస్టు అయినవారిలో 104 మంది స్త్రీలు కూడా వున్నారు.

జీవిత భాగస్వామిని ఎన్నుకునే స్వేచ్ఛ

యువకులకు ఇంకా రాలేదని విజయవాడ సభలో ఆభిభాషణ

విజయవాడ, జూన్ 23— "మనకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినా ఇంకా వ్యక్తి వృత్తిని ఎంచుకునే స్వేచ్ఛ, జీవిత భాగస్వామిని ఎన్నుకొనే స్వేచ్ఛ రాలేదు. ఈ రెండు స్వేచ్ఛలు ప్రసాదించి మనిషిని విముక్తిలిచేసిన వారిమీద సమానత్వం పీర్చుతుంది" అని మొన్న సాయంత్రం పటమట వాణిజ్య కేంద్రంలో జరిగిన వి మంగ్యా - ప్రేమికుల వర్గాంతర వివాహ అభినందన సభకు అధ్యక్షత వహిస్తూ రాష్ట్రమంత్రి సత్యం. "ఆంధ్రజ్యోతి" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అభిభాషించారు.

ఇద్దరు, బసవేశ్వరుడు కులతత్వానికి వ్యతిరేకంగా పోరాడినా తరిగి కులతత్వం బలపడింది, కులతత్వ నిర్మూలనకు వర్గాంతర వివాహాలు అత్యవసరమని ఆయన అన్నారు.

తొలుత శ్రీ లవణం స్వాగతం పలుకుతూ, సాంఘిక సంస్కరణోద్యమాలను వెనకవలి, నేడు రాజకీయ పార్టీలు కేవలం రాజకీయ ప్రయోజనాలకొరకే కృషి చేస్తున్నాయని, ఈ నీతి దేశానికి క్షేమంకాదని, సంఘ సంస్కరణ కార్యక్రమాలను తిరిగి పటిష్టంగా నెరవేర్చకపోతే అభివృద్ధి విరోధక శక్తులు బలపడే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు.

ఆంధ్రదేశంలో గత 15 సంవత్సరాలలోను కమ్యూనిస్టులు కేవలం రాజకీయ ఎత్తుగడలకు ప్రాధాన్యత ఇచ్చి సాంఘిక విప్లవాన్ని వెనక్కు నెట్టారని ఆయన విమర్శించారు.

శ్రీ కంభంపాటి సత్యనారాయణ (సీపియస్) శ్రీ లవణం విమర్శలో యథార్థం లేకపోలేదని అంగీకరిస్తూ మొత్తం ప్రజా జీవితంలో త్యాగం తగ్గి స్వార్థం పెరిగిందని, దాని ఫలితమే ఈ నీతి అని, నేడు ప్రతి ఒక్కరు ఆత్మపరిశీలన చేసుకోవలసిన సమయం వచ్చిందని అన్నారు.

నాంఘిక విప్లవ కార్యక్రమాలను ఆలస్యం చేయకుండా నిరంతరం కొనసాగిస్తున్న గోరాగారి కుటుంబం ఆంధ్రదేశానికి ఆదర్శజ్యోతి అని ఆయన అన్నారు.

శ్రీ మహమూద్ ఆలం మాట్లాడుతూ తెలంగాణాకు చెందిన పదుపును అభినందిస్తున్నామంటే వీరి వివాహం ఆంధ్రజాతి సమైక్యతకు దోహదకారి కాగలదని ఆశించారు.

శ్రీ గోరా ఉపన్యసిస్తూ వర్ణాంతర వివాహాలు జయప్రదం కావాలంటే కులతత్వాన్ని సమూలంగా నాశనంచేసే ప్రతి కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.

అందరం మానవులు అనేభావాన్ని పెంపొందించడానికి పేర్చేసు స్థాయిలలో కార్యక్రమాలను చేపట్టాలని, తిరిగి త్యాగంతో, పట్టుదలతో యువతీ యువకులు ముందుకు రావలెనని ఆయన కోరారు.

శ్రీయుతులు గొట్టిపాటి వెంకటసుబ్బయ్య, కె. నారాయణరావు, డాక్టర్ లలితాదాయి కూడా సభలో ప్రసంగించారు.

నూతన దంపతులకు, వక్తలకు కూరగాయల దండలను వేశారు.

శ్రీమతి హేమలతా లవణం వందన సమర్పణం చేశారు.

విజయవాడ రోటరీ క్లబ్ రజతోత్సవం

బాలబాలికల గ్రంథాలయానికి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, జూన్ 23— దేశంలో అశాంతి, అరాజకం పెరిగిందని, విద్యార్థులు, ప్రభుత్వోద్యోగులు, కార్మికులు సమ్మెలలో పాల్గొని పనులు నిర్వర్తించడంలేదని, ప్రతి ఒక్కరు స్వకీయంగా తమ విధులను నిర్వర్తించేందుకు రోటరీ క్లబ్ సభ్యులు కృషిచేయాలని మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. యస్. కైలాసం స్థానిక రోటరీక్లబ్ రజతోత్సవ సభలో ప్రసంగిస్తూ తెలియచేశారు.

స్వరాజ్యం వచ్చిన తదుపరి అశాంతి అధికమయినదని, విద్యార్థులు ఆందోళనలలో పాల్గొని, జాతీయ సంపదకు అపారనష్టం కలుగచేస్తున్నారని అన్నారు. అదేవిధంగా కార్మికులు సమ్మెలు జరిగి ఉత్పత్తికి ఆటంకం కలుగచేస్తున్నారని, ఉద్యోగులు తమ బాధ్యతలను విస్మరించి వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.

వరదకు గురయిన ప్రాంతాన్ని తాము చూడడం తటస్థించినదని, రెండు జిల్లాలకు అపార నష్టం వాటిలినదని అన్నారు. అందుకు ప్రజలు, ప్రభుత్వం వరద బాధితులను ఆదుకొనాలని అన్నారు.

రోటరీ క్లబ్ గత 25 సంవత్సరాలుగా చేస్తున్న సహాయ కార్యక్రమాలను ఆయన అభినందించారు.

సమావేశానికి క్లబ్ అధ్యక్షులు శ్రీ డి. యస్. యన్. మూర్తి అధ్యక్షత వహిస్తూ, 145 దేశాలలో అనుబంధ రోటరీ క్లబ్ సభ్యులు కలరని అన్నారు.

రజతోత్సవ సంఘ చైర్మన్ డి. యస్. దిక్ రోటరీక్లబ్ పుట్టుపూర్వోత్తరాలను వివరిస్తూ 1943సంవత్సరంలో విజయవాడలో క్లబ్ స్థాపించబడినదని అన్నారు ఎన్నికలు ప్రతి ఏటా ఏకగ్రీవంగా జరుగుతున్నాయని అన్నారు. 60 వేల వ్యయంతో పిల్లల ఆటబోరియను నిర్మించామని, "ఆంధ్రజ్యోతి" మేనేజింగ్ డైరెక్టరీ, ఎడిటర్ శ్రీ కె ఎల్. ఎన్. ప్రసాద్, పెర్సనల్ లాగాం లైబ్రరికి మెయ్యి రూపాయల గ్రంథాలను బహూకరించారని పేర్కొన్నారు. అగ్ని, తుపాను బాధితులకు క్లబ్ పరిహారాలను అందచేసిందని ఆయన తెలియజేశారు.

శ్రీ మద్ది సుదర్శనం బాలబాలికల గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ, పది వేల రూపాయల విలువైన గ్రంథాలను వేకరించినందుకు అభినందించారు.

కార్యదర్శి శ్రీ ఎస్. వి. సుబ్బారావు నివేదికను సమర్పించారు.

శ్రీయుతులు కె నాగభూషణరావు, డాక్టర్ బాగాటి సత్యనారాయణ ప్రభృతులు క్లబ్ గత చరిత్రను వివరించారు.

చైర్మన్ శ్రీ గద్దె పూర్ణచంద్రరావు ఛాయాచిత్ర ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

పరద సహాయక సంఘానికి విజయవాడ క్లబ్ మెయ్యి రూపాయలు, రాజమండ్రి క్లబ్ తరపు అయిదు వందల రూపాయలు, వితరణాలు కొనేందుకు అయిదు వందల రూపాయలు అందచేశారు

చెన్నిటివారైన శ్రీ సుధాకర్ వెంకటేశం ప్రభృతులు వినేందుకు వీలైన రెండు యంత్రాలు బహూకరించారు.

మూడవపట్టణ పోలీసు స్టేషన్ క్రైం బ్రాంచిలో తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్న శ్రీ డి. పాండురంగారావుకు మెరిట్ సర్టిఫికెట్‌ను అందజేశారు.

శ్రీ ఎం. వి. జి కృష్ణారావు వివిధ వ్యక్తుల వద్దనుంచి వచ్చిన సందేశాలను వివరించారు

ముఖ్య అతిథి శ్రీ టి వి ఎస్. మణి సభికులకు పరిచయంచేశారు.

డాక్టర్ బి. వి. ఆర్. కుటుంబరావు వందన సమర్పణ చేశారు.

రాష్ట్రంలో ప్రజాజీవితం స్తంభించే ప్రమాదం

స్వతంత్రపార్టీ కార్యదర్శి హెచ్చరిక

విజయవాడ జూన్ 23— ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. రామమూర్తి నేడొక ప్రకటన చేస్తూ ఈ కింది విధంగా పేర్కొన్నారు:

"అదు నెలలుగా రాష్ట్రముఖ్యమంత్రిత్వంలో అరాజక న్యాయం సాగిపోతున్నది. రాష్ట్ర సరిగం దౌర్భాగ్యనగరంగా మారిపోయినది. ఆంధ్రులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బ్రతుకవలసి వస్తున్నది. విశ్వవిద్యాలయ కాండిడేటులవలె రోజూ వందలవందల్లో తెలుగువారు విజయవాడకు తరలివస్తున్న దృశ్యం హృదయ విదారకంగా వున్నది.

ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు వల్లివేస్తూ నిరోధకశక్తి దోర జేసి వ్యవహరిస్తున్నది. అదు నెలలుగా ఇలా జరుగుతున్నా ఈసమస్యకు పరిష్కార మార్గాన్ని కేంద్రం కనుగొనలేకపోవడం దురదృష్టకరం.

శాంతి భద్రతలను కాపాడలేకపోయిన దనే మిషతో నాడు కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని డిస్మిస్ చేసిన కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు మంత్రివర్గాన్ని డిస్మిస్ చేయక ఇదిదో ఇంటి వ్యవహారంగా ఢిల్లీలో పరిష్కారంలేని మంతనాలను సాగించడంకంటే సరైన మరొక కటిలేదు.

ఒక వ్యక్తి పదవిని కాపాడడం కోసం ఇంతమంది అమాయకుల ప్రాణాలను బలి పెట్టడం ప్రజాస్వామ్యమా?

శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామాతో ఉద్రిక్తత తగ్గుతుందని అన్న రాజీయవాదులు శ్రీదవాన్‌కు చెప్పినవ్యక్తికి ప్రజలను రక్షించడంకంటె శ్రీ బ్రహ్మానందరెడ్డి పదవిని రక్షించడానికే ప్రయత్నం చేస్తున్న కేంద్ర నాయకత్వం దీనికంటికి బాధ్యత వహించవలసి వుంటుంది.

"ఇప్పటికైనా అందరు ధన, మాన, ప్రాణాలను రక్షణ కల్పించలేని శ్రీ బ్రహ్మానందరెడ్డి భర్తరఫ్ చేయకపోతే రాష్ట్రం మొత్తంమీద శాంతి భద్రతలు నశించడమేకాక సంపద్వ్యవస్థకు కూడ పెద్దపెట్టి ప్రజాజీవితం స్తంభించిపోయే ప్రమాదం ఉన్నది."

తెలంగాణా వేర్పాటుపై కాంగ్రెసు వారి వైఖరి

శ్రీ శ్రీధరరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23— కేంద్రంలో అధికారంలో వున్నది కాంగ్రెసు పార్టీయే నని. అపార్టి తెలంగాణా వేర్పాటుకోర్కెను తీర్చకపోతే తెలంగాణా కోసం నిలబడిన కాంగ్రెసు నాయకులు తమ విజయానికి విలబెట్టుకొనడానికి పార్టీని వదిలిపెటాలని పోటీ తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ శ్రీధరరెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

ఆగస్టుపురంలో జరిగిన ఒక పెద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ తెలంగాణా వేర్పాటుకు భిన్నంగా మరిదేనికి అంగీకరించే ప్రశ్న తలెత్తలేదని అన్నారు.

తెలంగాణా ఉద్యమం

హైదరాబాద్ స్వర్ణకారుల పూర్తి సమర్థన

హైదరాబాద్, జూన్ 23— హైదరాబాద్ సికిందరాబాద్ జంటనగరాలలోని స్వర్ణకారులు ముప్పై వేల కొట్టిలర్ శ్రీ వైకుంఠయ్య నాయకత్వంలో నేడిక్కడ సమావేశమయ్యారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి వారందరు సమర్థించారు. హైదరాబాద్ నగరంలో పత్యాగ్రహాలు చేయడానికి ముందుకు వచ్చారు.

రాష్ట్రంలో ప్రశాంతి పునరుద్ధరణ కృషి

శాసనసభ్యుని విజ్ఞప్తి

పాయకరావుపేట, జూన్ 23— శాసన సభ్యులు శ్రీ గంటాన మూర్తనారాయణ నేడొక ప్రకటన చేస్తూ ఈ కింది విధంగా విజ్ఞప్తి చేశారు:

"ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రాన్ని విభజించరాదని రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలను ప్రవేశపెట్టరాదని, ఆంధ్రప్రదేశ్ ఐక్యతకు కేంద్ర నాయకులు అన్ని విధాల ఆలోచించి కృషి చేయవలెనని కోరుతున్నాను.

"రాష్ట్రనాయకులు ఇప్పుడు తీసుకున్న శ్రద్ధను ఇంతవరకే తీసుకోలేకపోతే ఇంత ఆస్తినష్టం, ప్రాణ భయం ఉండేది కావు

కేంద్ర నాయకులు ఒక్కొక్క నాయకుని పిలిచి వేరువేరుగా మంతనాలు జరిపే కంటే తెలంగాణా నాయకులను ఆంధ్ర నాయకులను సంయుక్తంగా సమావేశపరచి సమాలోచనలు చేయాలి.

"రాష్ట్రంలో ఒక పక్కన సత్యగ్రహ కార్యక్రమాలు చెలరేగాయి మరొక ప్రక్క ప్రజాభివృద్ధి కార్యక్రమాలు సన్గిపోయాయి.

"ఇప్పటికైనా కేంద్రనాయకులు శ్రద్ధ తీసుకొని రాష్ట్ర ఐక్యతకు పూనుకోవాలి.

ఆంధ్రప్రదేశ్ ఐక్యతకోరినవారు.

'ధాన్యం కొనుగోలుకు ఏర్పాటుచేయాలి'

ప్రభుత్వానికి శాసనసభ్యులు శ్రీ వెంకటరావు విజ్ఞప్తి

తెనాలి, జూన్ 23— ప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థ ధాన్యం కొనుగోలు చేయడం లేదని, తెనాలి ప్రాంతంలో ప్రారంభించిన ఆరు కొనుగోలు కేంద్రాలలోను రెండు కేంద్రాలను మూసివేశారని శాసనసభ్యులు శ్రీ గుడిపాటి వెంకటరావు విన్న చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

మిల్లు యజమానులు 80 శాతం లెవీ బియ్యం ఇవ్వాలని ఆ సంస్థ కోరడంతో మిల్లు యజమానులు ధాన్యం కొనుగోలు చేయడం లేదని కూడా తెలియ జేశారు.

అందువలన తమ ధాన్యాన్ని అమ్ముకొనడానికి రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తోడ్పాటు కలిగించుకోవాలని ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ కొడాలి నాగేశ్వరరావు విజ్ఞప్తి

వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీ కొడాలి నాగేశ్వరరావు కూడా తెనాలినుంచి విన్న ఒక ప్రకటనా ప్రకటించారు. ప్రభుత్వం తోడ్పాటు కలిగించుకొని, ధాన్యం కొనుగోలుకు ఏర్పాటుచేయాలని ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

కొఠారి కమిషన్ సిఫారసుల అమలు

శ్రీ వెంకటేశం సూచన

కుప్పం, జూన్ 23— శాసన సభ్యులు శ్రీ డి. వెంకటేశం, నేడొక ప్రకటనచేస్తూ ఈ కింది విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు

శ్రీ కృష్ణారావు రిపోర్టుతో పాటు కొఠారి కమిషన్ రికమండేషనులనుకూడా అమలు పరిచి ప్రభుత్వం ప్రకటించి వుండవలసింది. తమవల్ల ప్రభుత్వం చూపుతున్న నిరాదరణకు ఉపాధ్యాయులకు దిన్నబుద్ధి కుంటున్నది.

"విద్యాప్రమాణం బాగా తగ్గిపోయి క్రమశిక్షణ పూర్తిగా లోపించిన ప్రస్తుత పరిస్థితులలో ఉపాధ్యాయుల బాధ్యత ఎంతో ఎక్కువగా వున్నది.

"విద్యాప్రమాణం ఎక్కువ కావలసినంత ఉపాధ్యాయుల పరిస్థితి బాగుపడాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ మాత్రం ఆలస్యం చేయక కొఠారి కమిషన్ రిపోర్టును వెంటనే అమలుపరచి ఉపాధ్యాయులకు సంతోషం కలిగించాలి."

పొన్నూరు: స్థానిక పిలిపాస్ అసోసియేషన్‌కు ఈ కింది వారు ఎన్నికయారు: శ్రీ దొరక్ల సత్యనారాయణరావు. ప్రెసిడెంటు, శ్రీ అలపాటి నారాయణమూర్తి - వైస్ ప్రెసిడెంటు. శ్రీ గొంది వెంకట కృష్ణమూర్తి-సెక్రటరీ. శ్రీ గొదురీం వెంకట రాఘవాచార్యులు-జాయింట్ సెక్రటరీ. శ్రీ మాటేటి సూర్యనారాయణ-ఖజానాదారు. డైరెక్టర్లు: సర్వశ్రీ అలపాటి వీరరాఘవరావు. పులిగొండ మునీశ్వరగుప్త. పొల్లా అంజనేయులు. కొప్పాక వెంకటేశ్వర్లు.

విపణి

బులిటెను మాడ

విజయవాడ.

పెండి 1 కిలోగ్రాము 50 గ్రాములు	
కొట్టారికాయల్లు (1000)	
విజయవాడలో	310.00
పాలకొల్లులో	310.00
అమలాపురంలో	300.00
ధాన్యం (కొత్తవి)	
అక్కుపల్లి 75 కి.గ్రా.	60.00
నెందర్లు	—
బియ్యం (పాతవి)	
అక్కుపల్లి 100 కి. గ్రా	105.00
నెందర్లు	127.00
అపరాలు	
కందులు	88.00
మినుములు	102.00
పెసలు	109.00
శనగలు	—
వేరుశనగకాయలు	—
వేరుశనగపప్పు	—
వేరుశనగ నూనె	452.00

మద్రాసు మార్కెట్

మద్రాసు, జూన్ 23— (ఓపెనింగ్)

వేరుశనగపప్పు	178.00
వేరుశనగ నూనె	447.00
వేరుశనగ పిండి	49.50
అముదం నూనె	295.00

బొగ్గరపు రామకృష్ణ సిద్ధాంతి మృతి

విజయవాడ, జూన్ 23— ప్రముఖ జ్యోతిశ్శాస్త్ర పండితులు శ్రీ బొగ్గరపు రామకృష్ణ సిద్ధాంతి మొన్న ఇక్కడ మృతి చెందారు.

ఆయన వయస్సు 62 సంవత్సరాలు. తల్లి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు.

జ్యోతిష, వాస్తు శాస్త్రంలో శ్రీ రామకృష్ణ సిద్ధాంతి ఆంధ్రదేశంలో పేరు ప్రఖ్యాతులు గడించుకున్నారు.

రూ. 10 లకే రేడియో

బేటరీ సెల్స్‌తో పనిచేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో, అన్ని భాగాలూ గ్యారంటీ

గల ఆపాన్ తయారు. ప్రపంచంలో స్థానికంగా అన్ని ప్రదేశాల నుంచి సంగీతం, వార్తలు వినవచ్చు. మా కొత్త పథకం ప్రకారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు. ప్యాకింగ్, పోస్టేజి రూ. 2-50 అదనం. తొలిసేలు ఉచితం. వి. పి. పి. కి రాయండి. సత్వరిలో సొమ్ము బాపను చేయబడును.

AMERICAN TRADING AGENCY
DURGIANA (R-3) AMRITSAR

ఆకాశవాణి

బుధవారం, జూన్ 25

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, ప్రసార విశేషాలు 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్‌వలె, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 హైదరాబాద్ వలె, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం. 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.30 పయొలిన్, 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 వాద్యబృందం, 6.30 మధుపన్, 6.45 తెలుగుపాట. 7.00 తెలుగులో వార్తలు. 7.15 వంటసీమలు, 7.45 భజరంగం, 8.15 చిత్రతరంగిణి 8.45 హిందీలో వార్తలు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 లయ విన్యాసం, 10.00 పయొలిన్ 10.35 జన గణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.35 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.45 వంశీర్తనం, 7.55 సూక్తిముక్తావళి, 8.15 ఆంగ్లంలోవార్తలు, 8.30 కృతులు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 ప్రసార విశేషాలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు6

క్రీడాభిరామం

1971 లో ఆసియా బాస్కెట్ బాల్ పోటీలు

ఇండియా నిర్వహించే అవకాశం

కోట, జూన్ 23— వచ్చే ఆసియన్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌ను 1971 లో ఇండియాలో నిర్వహించవలసిందిగా బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆహ్వానం పంపినట్లు భారత బాస్కెట్‌బాల్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ వి. డి. సోమానీ తెలియచేశారు.

సింగపూర్, బాంకాక్ క్రీడోత్సవాలలో పాల్గొనే విమానం ఆర్థిక సహాయం పనికూర్చవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ కోరగలదని కూడా ఆయన చెప్పారు.

సింగపూర్ క్రీడోత్సవాలలో పాల్గొనే విమానం ఆగస్టులో సింగపూర్ బయలుదేరడానికి ముందుగా పాటియాలాలో గాని లేదా హైదరాబాద్‌లో గాని 'ఉడెన్ కోర్టు'లో శిక్షణకు శిబిరాన్ని నిర్వహించాలని ఫెడరేషన్ నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు.

నేషనల్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ కలకత్తాలో డిసెంబర్ 29 నుంచి జనవరి నాలుగవ తేదీవరకు జరుగుతాయి.

ఇండియన్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడానికి ప్రత్యేకంగా ఒక్కో క్రీడోత్సవాలకు హాజరైన కొన్ని ఆసియా జట్లను ఆహ్వానించగలమని కూడా శ్రీ సోమ తెలియజేశారు.

ఆటకాలం 40 నిమిషాలు వుండడానికి వీలుగా ఫెడరేషన్ తన నిబంధనలను పవరించినట్టు అగును తెలియజేశారు.

విజయవాడలో ఫుట్‌బాల్ పోటీలు

రోడ్ ట్రాన్స్‌పోర్టుజట్టు గెలుపు

విజయవాడ జూన్ 23—స్థానిక గాంధీ మునిసిపల్ హైస్కూల్ గ్రౌండులో నిన్న జరిగిన డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఫుట్‌బాల్ లీగ్ 'ఎ' డివిజన్ మ్యాచ్‌లో రోడ్ ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్ 3—0 స్కోరుతో స్టార్స్ క్లబ్‌ను ఓడించింది.

సెంట్రల్ ఫార్వర్డ్ అన్వార్ విన్న హ్యాట్ ట్రిక్ ప్రదర్శించడం విన్నటి ఆటలో గమనార్హమైన విశేషం విజయానికి కారణమైన మూడు గోలులను రోడ్ ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్ ఆట రెండవ సగంలో సాధించడం జరిగింది.

ప్రఖ్యాత టెన్నిస్ క్రీడాకారిణి మృతి

డిల్లన్, జూన్ 23—1951 నుండి 1954 వరకు మహిళల టెన్నిస్‌లో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ను కైవసంచేసుకున్న మారీన్ "విటిలిమో" కాన్సాల్ (బంకర్) విన్ ఇక్కడి క్యాన్సర్ వ్యాధితో మంచంపిందాడు. 1960 నుంచి ఆమె క్యాన్సర్‌వ్యాధితో బాధపడుతున్నారు అయితే, ఇప్పటివరకు ఆమె టెన్నిస్ ఆటను గురించి క్రీడాకారులకు శిక్షణ విస్తూనే వున్నారు.

1955లో ఆమెకు వివాహమైంది. ఆమెకు భర్త, ఇద్దరు పిల్లలు వున్నారు.

కోవూరు క్యారమ్స్, చెడుగుడు పోటీల ఫలితాలు

కోవూరు, జూన్ 23— నెల్లూరుజిల్లా కోవూరులో అఖిలభారత యువజనోత్సవాల సంఘం ఆధ్వర్యాన ఏడురోజులపాటు జరిగిన టోర్నమెంటులో చెడుగుడు, క్యారమ్స్ పోటీలను నిర్వహించారు.

చెడుగుడు పోటీలో ఆంధ్ర, తమిళనాడుకు చెందిన 23 జట్లు, కారమ్స్ పోటీలో, ఆంధ్ర, తమిళనాడు, మహారాష్ట్రకు చెందిన 64 (కారమ్స్ సింగిల్స్), 41 (డబుల్స్) జట్లు పాల్గొన్నాయి.

చెడుగుడు పోటీలను లీగ్ పద్ధతిలో నిర్వహించారు.

విజేతలు: యంగ్ (బెస్ట్ (ఒంగోలు) టి. జయరావు. (కెప్టెన్) ఎం వెంకటేశ్వర్లు, ఎ వెంకటేశ్వరావు, ఎస్. నాగేశ్వరరావు, పి. అశోక్‌కుమార్, సిహెచ్. వెంకటేశ్వరరావు.

రన్నర్స్: యువజనసంఘం, బుచ్చిరెడ్డిపాలెం. టి. రవిదేవరెడ్డి, (కెప్టెన్) ఎ. ప్రభాకరరెడ్డి, కె. వి. రమణారెడ్డి, సి. సూర్యనారాయణ, టి. లక్ష్మయ్య, జి. అంకిరెడ్డి

చెడుగుడుపోటీ బహుమతి ప్రదానోత్సవ సభ జూన్ 13 న జరిగింది. శ్రీ ఆనందరావు (సి. టి. బి.) అధ్యక్షత వహించారు. శ్రీ లాజరస్ (సి. టి. బి) బహుమతులు ప్రదానం గావించారు.

క్యారమ్స్ (డబుల్స్) విన్నర్స్: మహారాష్ట్ర స్టేట్ క్యారమ్స్ అసోసియేషన్ అబ్దుల్ రహీమ్, డి. కె. సుమా.

రన్నర్స్: గవర్నమెంట్ ప్రెస్, మద్రాసు ఎస్. ఎ. అహ్మద్, ఎస్. సుందర్‌రాజ్. క్యారమ్స్ (సింగిల్స్) విన్నర్: ఎస్. ఎ. అహ్మద్, (గవర్నమెంట్ ప్రెస్, మద్రాసు.)

రన్నర్ అప్: అబ్దుల్ రహీమ్ (మహారాష్ట్ర స్టేట్ క్యారమ్స్ అసోసియేషన్.

జూన్ 15న జరిగిన క్యారమ్స్ పోటీ బహుమతి ప్రదానోత్సవ సభకు శ్రీ ఒ. వి సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు అసిస్టెంట్ ఇంజనీర్ (ఎన్ టి ఎస్. శ్రీ శాస్త్రి బహుమతులను వంచి పెట్టారు.

ఆంధ్ర స్టేట్ క్యారమ్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. దశరథరామయ్య ప్రసంగించారు.

గొల్లప్రోలు హైస్కూలు విద్యార్థుల ఆదర్శం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పిఠాపురం, జూన్ 23—తూర్పు గోదావరిజిల్లా గొల్లప్రోలు శేఠ్ వేలాజీ లంబాజీ జిల్లాపరిషత్తు హైస్కూలునుంచి గత ఏప్రిలులో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు హాజరైన 63 మంది విద్యార్థులలో 63 మంది ఉత్తీర్ణులయారు.

గత సంవత్సరంకూడా ఈ పాఠశాల విద్యార్థులు నూటికి నూరు మంది ఉత్తీర్ణులయారు.

జిల్లాలోని అన్ని పాఠశాలలలోను ఈ హైస్కూలు ప్రథమ స్థానాన్ని అలంకరించినది.

గత ఎనిమిది సంవత్సరాలుగా గొల్లప్రోలు హైస్కూలు ఉన్నత మయిన ఫలితాలను సాధించి ఆదర్శప్రాయమయినది.

దోనేపూడి

విజయవాడ, జూన్ 23—గుంటూరుజిల్లా తెనాలి తాలూకా దోనేపూడిలోని పరిషత్తు హైస్కూలు నుంచి స్కూలుఫైనల్ పరీక్షకు హాజరయిన 32 మంది విద్యార్థులలో అందరు ఉత్తీర్ణులయారు.

హాలిటికెట్ వచ్చిన వెంటనే అనివార్యమైన కారణాలవల్ల ఒక విద్యార్థి పరీక్షకు అసలు హాజరు కాలేదు.

గత ఆరేళ్లగా ఈ పాఠశాల స్కూలు ఫైనల్ పరీక్షలలో నూటికి నూరు శాతం విజయాన్ని సాధిస్తున్నది.

దీని ప్రధానోపాధ్యాయులు శ్రీ దాసులూరి శివరామకృష్ణప్రసాద్.

సికిందరాబాద్-ద్రోణాచలం సెక్షన్‌లో రైళ్ళ రాకపోకలు పునరుద్ధరణ

హైదరాబాద్, జూన్ 23—దక్షిణ మధ్య రైల్వేలోని సికిందరాబాద్ - ద్రోణాచలం సెక్షన్‌లో గత అర్ధరాత్రినుంచి రైళ్ళ రాకపోకలు తిరిగి ప్రారంభమైనాయి. అద్వర్ల-మహబూబ్‌నగర్ స్టేషన్ల మధ్య బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ ఇంజను, రెండు పెట్టెలు మిన్న తెల్లవారుఝామున పట్టాలు తొలిగిన విషయం పాఠకులకు విదితమే.

ఆ మార్గాన్ని గత అర్ధరాత్రికి బాగు చేయడం పూర్తి అయ్యింది. ఇంజనును, రెండు పెట్టెలను తిరిగి పట్టాలమీద పెట్టడం జరిగింది.

ఈరోగా, ఆ సంఘటన గురించి పోలీసు దర్యాప్తు కొనసాగుతున్నది. నేరస్తులను పట్టుకోనడానికి ప్రతిప్రయత్నం చేస్తున్నారు.

"దేశంలోని మితవాద పక్షాలు ఏకంకావాలి"

మద్రాసు రాజకీయసభలో స్వతంత్ర నాయకుల సూచన

మద్రాసు, జూన్ 23— కాంగ్రెసు నుంచి, కమ్యూనిస్టులనుంచి దేశాన్ని కాపాడడానికి జనసంఘం, స్వతంత్రపార్టీ, భారతీయ క్రాంతిదళ్‌లు విలీనం కావాలని విన్న ఇక్కడ స్వతంత్ర పార్టీ నాయకులు కోరారు.

ఇక్కడ టీనగర్ వినోదకవర్గం స్వతంత్రపార్టీ రాజకీయ మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ సి. సి. దేశాయ్, శ్రీ పి. మోడీ ఇట్టి సూచన చేశారు.

స్వతంత్రపార్టీ సంస్థాపక నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ, తాము స్వల్పవిభేదాలను విస్మరించి, విలీనంకావడం అత్యవసరమని ఉద్ఘాటించారు.

తాము ఈ సమస్యను గురించి శ్రద్ధగా పరిశీలించి, శీఘ్రగతిని తగు చర్యలను తీసికొనకపోతే, పశ్చిమబెంగాల్‌లో అలముకున్న అరిష్టం త్వరలోనే మొత్తం దేశానికి వ్యాపించవచ్చునని ఆయన హెచ్చరించారు.

శ్రీ మోడీ రాజకీయ మహాసభను ప్రారంభిస్తూ, కాంగ్రెస్ పార్టీ అంటేనే మిశ్రమ పక్షమని, ఇతర పక్షాలలో కూడిన "ఉత్తమ మిశ్రమపక్షం"దాన్ని నిర్మించడం సాధ్యమని అభిప్రాయపడ్డారు.

కాంగ్రెసు పార్టీ నేడో రేపో గద్దె నుంచి దిగక తప్పదని, అందుకోసం దేశంలోని అన్ని రాజకీయ శక్తులు మితవాద, అతివాద వర్గాలుగా రూపొందడం అవసరమని ఆయన సూచించారు.

మితవాద పక్షాలు విలీనమై ఏకపక్షంగా రూపొందగలిగిన పక్షంలో కాంగ్రెసుపార్టీలో వున్న వివిధ వర్గాలను ఆకర్షించ వచ్చునని శ్రీ మోడీ తెలియజేశారు.

తమ కార్యాన్ని లక్ష్య శుద్ధి పూర్వకంగా నిర్వహించగలిగిన పక్షంలో కాంగ్రెసు పార్టీలో చీలికలు తీసికొనిరావడం అవాస్తవం కాదని ఆయన అన్నారు.

1972 ఎన్నికలలో కేంద్రంలో కాంగ్రెసు పార్టీ మెజారిటీని కోల్పోవడం తథ్యమని. అలాటికి అధికారాన్ని చేపట్టగలిగే విధంగా తాము రావలసి వుండగలదని, పోలరైజేషన్ ఈ లక్ష్య సాధనకు "ఇంద్రధనుస్సిద్ధాంతం" వంటిదని ఆయన పేర్కొన్నారు.

రెండు పెట్టెలను తిరిగి పట్టాలమీద పెట్టడం జరిగింది.

ఈరోగా, ఆ సంఘటన గురించి పోలీసు దర్యాప్తు కొనసాగుతున్నది. నేరస్తులను పట్టుకోనడానికి ప్రతిప్రయత్నం చేస్తున్నారు.

తెలుగు, సంస్కృతభాషా పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 23— గత ఏప్రిలులో జరిగిన ఆంధ్రయూనివర్సిటీ టీరియంటల్ టైటిల్ పరీక్షలలో ఈ కింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయారు:

విద్యాప్రవీణ — ప్రిలిమినరీ

ఉత్తీర్ణులు: 1 119 20 236 557—ఎ 688 90 91 92 97 98 1185

విద్యాప్రవీణ-ప్రిలిమినరీ, ఫైనల్

ఉత్తీర్ణులు: 481 963.

విద్యాప్రవీణ - ఫైనల్

ఫస్టుక్లాస్: 3 701

సెకండ్ క్లాస్: 699 702 704 965

థర్డ్‌క్లాస్: 2 317 482 483 651 700 703 705 964 1192 1193.

భాషా ప్రవీణ — ప్రిలిమినరీ

పూర్తి పరీక్ష; 7 23 25 122 25 26 28 29 31 32 33 37 240 49 50 318 19 20 నుంచి 23 24 28 29 32 33 35 40 42 44 50 51 485 91 537 38 39 58 59 61 నుంచి 66 63 నుంచి 75 652 53 54 57 58 59 61 62 707 నుంచి 10 12 14 15 16 18 నుంచి 24 26 28 నుంచి 31 33 35 37 నుంచి 40 42 43 44 46 నుంచి 49 52 54 59 968 70 71 77 నుంచి 80 86 1049 56 57 59 62 65 66 67 70 82 207 09 12 27.

మోడరన్ ఇండియన్ లాంగ్వేజి

5 11 22 30 37 38 39 124 30 36 39 253 3.4 44 52 65 486 87 88 89 90 92 93 97 99 ఎ 36 40 41 44 60 711 17 36 41 45 50 53 55 56 58 63 64 65 70 74 975 87 92

1058 72 74 75 76 78—ఎ 81 83 84 86 88 89 91 184 95 97 201 02 04 05 06 08 10 11 13 14 19 26 30 33.

సంస్కృతం

43 127 246 49 326 47 56 59 69 71 72 75 79 83 503 42 67 77 81 725 27 62 81 83 86 87 89 95 800 01 966 84 1000 48 52 53 55 63 97 99 100 01 02 243 44 45

ఈ కింది నెంబరు గల అభ్యర్థుల పరీక్ష ఫలితాలను తరువాత ప్రకటిస్తారు:

251 545 1051 61 64 222 28 31—ఎ

భాషా ప్రవీణ—ఫైనల్

ప్రథమ శ్రేణి 383 803 09

ద్వితీయశ్రేణి: 52 53 385 88 91 94 95 587 664 66 802 1111 12

తృతీయ శ్రేణి: 54 259 61 337 89 92 95 505 07 85 86 88 91 92 93 94 95 615 69 805 06 07 10 నుంచి 14 17 18 19 20 22 23 24 25 28 30 1105 06 07 09 10 13 15 253 54 56

మోడరన్ ఇండియన్ లాంగ్వేజ్

50 51 149 50 390 93 504 06 08 90 98 804 29 38 47 1004 06 114 16 250 61 62

సంస్కృతం

55 61 64 65 257 60 62 63 406 07 08 513 89 600 01 02 03 04 67 68 70 808 15 16 21 27 33 35 42 55 56 1001 12 104 17 23 25 29 255 57

భాషాప్రవీణకు ప్రవేశ పరీక్ష

66 67 68 72 74 77 78 79 82 83 85 89 90 93 98 102 04 06 09 11 14 16 50 నుంచి 62 64 68 71 నుంచి 77 79 80 87 88 89 92 94 98 202 06 07 08 10 11 14 15 16 18 21 23 27 29 30 67 68 71 77 78 83 84 85 87 93 94 95 96 98 300 01 06 07 09 10 12 14 411 12 15 18 19 20 22 24 25 26 31 32 33 36 37 38 39 41 42 44 నుంచి 52 54 56 నుంచి 60 62 65 67 69 72 74 75 78 520 21 27 32 43 48 49 50 52 54 56 57 605 07 నుంచి 10 12 13 15 16 17 19 20 21 23 24 26 నుంచి 29 33 35 36 40 41 49 73 74 76 77 79 81 82 860 61 63 64 67 68 73 74 75 79 80 81 82 83 85 86 87 88 89 91 92 95 97 002 03 04 06 07 09 13 14 16 17 18 21 24 25 28 29 31 32 34 39 42 44 49 50 52 57 59

1013 15 17 18 19 20 23 24 25 29 32 33 34 37 38 39 40 41 43 137 42 43 45 48 49 51 52 68 72 74 75 84 271 74 75 76 77 78 79 80 81 85 88 94 96 97 305 07 12 13 16 19 23 26 27 28 29 31 35 36 39 42 43 48

ఈ కింది నెంబర్లు గల అభ్యర్థుల పరీక్ష ఫలితాలను తరువాత ప్రకటిస్తారు.

226 99 606 11 14 22 25 30 32 912 15 1272

108 నెంబరు గల అభ్యర్థి పరీక్ష ఫలితాన్ని విరిపివేశారు.

సర్టిఫికెట్ ఆఫ్ ప్రొఫిసియన్సి

ప్రథమ శ్రేణి: ఎవరు లేరు.

ద్వితీయ శ్రేణి: 953 55

తృతీయ శ్రేణి: 954 56

293 వ నెంబరుగల అభ్యర్థి పరీక్ష ఫలితాన్ని తరువాత ప్రకటిస్తారు.

తగ్గిన బట్టలు మీ రూపమును పాడు చేస్తాయా?
దీనితో మిస్టర్ ష్రింక్‌ను తరిమి వేయండి 'శాన్ఫోరైజ్‌డ్'



మీ బట్టలు నూలు లేక నూలు మిశ్రమముల దారములతో తయారు చేయబడి 'శాన్ఫోరైజ్‌డ్' లేబుల్ కలిగి వుంటే, ఉతికిన తరువాత అవి ఎన్నటికీ తగ్గవు. తగ్గకుండా వుండడానికి ఈ ట్రేడ్ మార్కు మీకు నమ్మకమైన హామీ. 'శాన్ఫోరైజ్‌డ్' లేబుల్ గల బట్టలను—కుట్టే ముందు నీటిలో నాన పెట్ట నక్కర్లేదు. ప్రపంచమంతటా ప్రఖ్యాతి గాంచిన ఈ 'శాన్ఫోరైజ్‌డ్' పేరు భారతదేశపు నూలు బట్టల ఎగుమతిని అధికం చేయుటకు ఎక్కువగా తోడ్పడుతోంది.

క్లూమెట్ పీటోడీ & కంపెనీ. ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఎ.లో స్థాపించబడినది) రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు శాన్ఫోరైజ్‌డ్ యొక్క యిజమాన్యుచే జారీ చేయబడినది. తగ్గిపోకుండా చేసే ప్రమాణములకు అణుగుణంగా వుండుటకై బచ్చితంగా పరిశీలించబడ్డ బట్టలకు మాత్రమే రిజిస్టర్డ్ వాడకపుదార్ల వాడకానికి యిజమాన్యు అనుమతి విచ్చుదురు లేక వాడుదురు.

MAA. SAN. 8459 TEL

బ్రూక్ బాండ్ బ్రూ
ఇన్‌స్టంట్

క్షణంలో తయారు! కప్పులకొలది సంతృప్తి!

ఇది క్షణంలో అయేది! సమయం మిగిలిస్తుంది! డబ్బు ఆదా చేస్తుంది!

బ్రూ చెయ్యడం అతి సులభం! వేడినీళ్ళు, రుచికై పాలు, పంచదార కలపండి అంతే. నిజమైన కాఫీ చికరి సువాసనతో మీకు హాయి కొలిపే బ్రూ క్షణంలో తయారవుతుంది!

జ్ఞాపకం ఉంచుకోండి, పాడవిడిగాని, నొడవగాని, పడపోయటంలో సమయసష్టం గాని బ్రూ తో లేదు.

అదీ గాక మీ రుచికి తగినట్లుగా, కప్పుకి కొంత హెచ్చుగా గాని తక్కువగా గాని కలిపి తగురీతిగా చేసుకోవచ్చును.

బ్రూ కొరకు అడగండి—కాఫీ చికరి ఎలా రుచించాలో తెలిసిన బ్రూక్ బాండ్ నిపుణులచే, జాగ్రత్తగా కలుప బడినది.



మైకో ఫిల్టర్ ఇన్సర్టులను కొనండి...
మీ ఫ్యూయెల్ ఇంజక్షన్ ఎక్విప్‌మెంటును సంరక్షించుకోండి



MICO LICENCE BOSCH

మోటార్ ఇండస్ట్రీస్ కం. లిమిటెడ్, బెంగుళూరు

అనుమతి పొందిన ప్రతినిధులు

■ దుర్గా డీసెల్ హౌస్, గోపాలకృష్ణ రోడ్డు, విజయవాడ-2 ■ మోడరన్ ఆటో డీసెల్ ఇంజనీర్స్, విజ్జాడు. (ఆం. ప్ర) ■ నేషనల్ ఆటో & హార్డ్‌వేర్ స్టోర్సు, కాళేశ్వరరావు రోడ్డు, బక్కింగ్‌హాంపేట పోస్టు, విజయవాడ ■ పయనీర్ ఆటో మొబైల్స్, బ్రాడ్ రోడ్డు, గుంటూరు-1 ■ ప్రీమియర్ ఏజెన్సీస్, 'మధు భవన్' 141, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్ ■ ప్రీమియర్ ఏజెన్సీస్, గిన్నీస్ కాంప్లెక్స్, స్టేషన్ రోడ్డు, కర్నూలు ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్, రాఘవాపురం బిల్డింగ్స్, పో. బా. నెం. 42, సుభాష్ రోడ్డు, కాకినాడ-1 ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్, బందరు రోడ్డు, విజయవాడ-2. ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్, రాఘవాపురం బిల్డింగ్స్, బజార్ రోడ్డు, విశాఖపట్టణం-4. ■ స్వస్తిక్ డీసెల్ & ఇంజనీరింగ్ కార్పొరేషన్, రంగనాయకుల పేట, బ్రాడ్ రోడ్డు, గుంటూరు.

ASP MICO-184 TEL

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Naral Venkateswara Rao.